Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో.. ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు. నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 25 | సంచిక : 165 | హైదరాబాద్ | శనివారం 21 జూన్ 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# చర్చలపై భేషజాల్లేవ్

## అవసరమైతే ఏపీ సీఎంను మేమే ఆహ్వానిస్తాం..



- అదే సమయంలో తెలంగాణ హక్కులను వదులుకోం
- 23న మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం
- బనకచర్ల ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ
- సమస్యకు మూలకారణం కేసీఆర్, హరీశ్‌రావులేనని ఆరోపణ
- భాజపాకు భారాస 'అవయవదానం'లా సీట్లిచ్చిందని విమర్శ
- అందుకే కిషన్‌రెడ్డి కేటీఆర్‌కు లైజనింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారని ఎద్దేవా

ప్రజాతీర్పు ప్రతినిధి, దిల్లీ

"ఇరు రాష్ట్రాలు కూర్చొని మాట్లాడుకుంటే గోదావరి–బనకచర్ల సమస్య పరిష్కారమవుతుంది. ఇలా చర్చించుకోవడంలో మాకేమీ భేషజాలు లేవు. అలాగని తెలంగాణ హక్కులను కోల్పోవడానికి సిద్ధంగా లేం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన దిల్లీలోని తన అధికార నివాసంలో విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. తెలంగాణ ప్రయోజనాలను ఆంధ్రప్రదేశ్‌కు తాకట్టు పెట్టింది మాజీ సీఎం కేసీఆర్, నాటి ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావులేనని ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీల వాటా సరిపోతుందని 2015లో లేఖ ఇచ్చింది హరీశ్‌రావేనని, గోదావరి వరద నీటిని పెన్నా పరీవాహక ప్రాంతానికి తరలించడానికి అభ్యంతరం లేదంటూ 2016 నాటి ఎపెక్స్ కౌన్సిల్‌లో చెప్పింది కేసీఆరేనని ధ్వజమెత్తారు. అందుకు

- మిగతా 2వ పేజీలో

> విభజన చట్టం ప్రకారం గోదావరిపై పోలవరం ప్రాజెక్టుకు మాత్రమే అనుమతులున్నాయి. దానికి ఏ మార్పులు చేసినా తెలంగాణ నుంచి అనుమతి తీసుకోవాల్సిందే. బనకచర్ల పోలవరానికి అనుబంధంగా నిర్మిస్తున్నందున మా అనుమతి తప్పనిసరి.
> – సీఎం రేవంత్‌రెడ్డి



# 5 ముంపు గ్రామాలను తెలంగాణకు ఇవ్వాల్సిందే

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

పోలవరం ప్రాజెక్టు పేరుతో ఏపీలో విలీనం చేసిన 5 ముంపు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ప్రగతి ఎజెండా పేరుతో ఈ నెల 25న తెలంగాణ, ఏపీ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల సీఎంలతో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ అంశంపై చర్చించాలని సూచించారు. 'పోలవరం.. తెలంగాణపై ఖడ్గం' అనే అంశంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. కవిత మాట్లాడుతూ.. "ఏపీలో కలిపిన పురుషోత్తపట్నం, కృష్ణగుండాల, ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు గ్రామాల ప్రజలు రెండు రాష్ట్రాల మధ్య నలిగిపోతున్నారు. ఏ ప్రభుత్వమూ వారిని పట్టించుకోవడం లేదు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే ఆ ఐదు గ్రామాలకు రక్షణ

- మిగతా 2వ పేజీలో



# సన్నాల బోనస్ విడుదల చేయాలి

## మాజీ మంత్రి హరీశ్‌రావు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

యాసంగిలో సన్నాల కొనుగోలు పూర్తయినా ఇంకా రూ.1,161 కోట్ల బోనస్ డబ్బులు విడుదల చేయకపోవడం అన్యాయమని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. '4.01 లక్షల మంది రైతుల నుంచి 23.22 లక్షల టన్నుల సన్నాలు సేకరించిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా బోనస్ చెల్లించలేదు. రాష్ట్రంలో పొద్దుతిరుగుడు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ఈ పంట కొనుగోలు పూర్తయి 75 రోజులు దాటినా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 50% మంది రైతులకు డబ్బులు ఇవ్వలేదు. అన్నదాతల పట్ల రేవంత్‌రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి ఇది అద్దం పడుతోంది. ఇప్పటికైనా స్పందించి వెంటనే పొద్దుతిరుగుడు పంటకు డబ్బులు, సన్నాలకు బోనస్ విడుదల చేయాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



# తెలంగాణ నీటివాటాను తాకట్టు పెట్టింది కేసీఆరే

## కోర్టు తీర్పు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌పై తుది నిర్ణయం

## కొండామురళి వ్యాఖ్యలపై విచారణ చేపడతాం

## పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల మధ్య నదీజలాల వాటాల పంపకాలపై మార్గదర్శకాలున్నా తెలంగాణ వాటాను తాకట్టు పెట్టింది కేసీఆరే అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. గతంలో కేసీఆర్ తెలంగాణ నీటివాటాను తాకట్టు పెడితే ఇప్పుడు నదీజలాల గురించి భారాస నేతలు మాట్లాడడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. బనకచర్లపై, తెలంగాణకు రావాల్సిన నీటివాటాలపై రాష్ట్ర ప్రభుత్వం రాజీపడదని ఆయన

- మిగతా 2వ పేజీలో

# ఆనందమయ జీవితానికి యోగా

## 24 గంటల కౌంట్‌డౌన్ వేడుకల్లో వక్తలు

## ఎల్బీ స్టేడియంలో అట్టహాసంగా నిర్వహణ

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

ఆరోగ్యంగా ఆనందమయ జీవితం గడపడానికి యోగా ఎంతో దోహదం చేస్తుందని వక్తలు తెలిపారు. ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప వరం యోగా అని, ప్రధాని మోదీ చొరవతో అన్ని దేశాలు యోగా దినోత్సవాన్ని జరుపుకొంటున్నాయని పేర్కొన్నారు. ఒత్తిడి, ఆందోళనతో సతమతమవుతోన్న ప్రస్తుత యువత వారి దినచర్యలో దీన్ని భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఒకరోజు ముందుగా '24 గంటల కౌంట్‌డౌన్ వేడుకలు'

- మిగతా 2వ పేజీలో





# బ్యాంకింగ్ వ్యవస్థలోనే లోపాలున్నాయి

## ఛార్జీల పేరుతో సామాన్యులపై భారం వేస్తున్నారు..

## రూ.వేల కోట్లు ఎగవేసిన వారిని వదిలేస్తున్నారు

## బ్యాంకు అధికారుల తీరుపై హైకోర్టు వ్యాఖ్యలు

# భద్రకాళి అమ్మవారి బోనాలు వాయిదా

## దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

వరంగల్ భద్రకాళి అమ్మవారికి బోనాలు నిర్వహించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. అసాంఘిక శక్తులను ప్రేరేపించి కొందరు గొడవలు సృష్టిస్తారన్న అనుమానంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ మేరకు మంత్రి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. "ఆగమశాస్త్రం ప్రకారం, వేద పండితుల నిర్ణయం మేరకు భద్రకాళి అమ్మవారి ఆలయంలో ఈ నెల 22న బోనాలు నిర్వహించాలని అనుకున్నాం. అయితే, మాంసాహారంతో బోనాలు నిర్వహిస్తున్నట్లు కొందరు చెప్పడంతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయి. శాకాహార బోనాలే ఉంటాయన్న విషయాన్ని ప్రభుత్వం, స్థానిక

- మిగతా 2వ పేజీలో






# కాంగ్రెస్, భారాసలపై పోరాటం చేయండి

## భాజపా శ్రేణులకు కిషన్‌రెడ్డి పిలుపు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని తీరును, భారాస అవినీతి బాగోతాన్ని గ్రామగ్రామాన ప్రజలకు భాజపా శ్రేణులు తెలియజేయాలని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఏర్పాటు చేసిన కార్యశాల(వర్క్‌షాప్)లో పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదు. ఒక్క రూపాయీ అప్పు

- మిగతా 2వ పేజీలో

# చర్చలపై భేషజాల్లేవ్

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన లేఖలు, మీటింగ్ మినిట్స్‌ను రేవంత్‌రెడ్డి మీడియాకు విడుదల చేశారు.

"ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రతిపాదనలపై ముందుగా తెలంగాణ ప్రభుత్వ అభిప్రాయం అడిగి ఉండాల్సింది. ఎపెక్స్ కౌన్సిల్ వంటి మార్గాల్లో కాకుండా.. ఏపీ సీఎం చంద్రబాబు నేరుగా బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ నివేదిక (పీఎఫ్ఆర్)ను కేంద్రానికి సమర్పించడం అభ్యంతరకరం. ఆంధ్రప్రదేశ్ మాకు దిగువన ఉంటే.. మేం కర్ణాటక, మహారాష్ట్రలకు దిగువన ఉన్నాం. ఏ రాష్ట్రంతోనూ మేం వివాదాలు కోరుకోవడంలేదు. అదే సమయంలో తెలంగాణ హక్కులనూ వదులుకోబోం. మాకున్న అనుమానాలపై చర్చించి పరిష్కరించుకోవాలనుకుంటున్నాం. దీనిపై ఈ నెల 23న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తాం.. అవసరమైతే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని మేమే చర్చలకు ఆహ్వానిస్తాం. ముందు ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చించుకొని తర్వాత ఎపెక్స్ కౌన్సిల్‌కు వెళ్తాం.



### భారాస అప్పుడెందుకు మాట్లాడలేదు?

జలాల తరలింపునకు పునాది పడిందే హరీశ్‌రావు సాగునీటిశాఖ మంత్రిగా ఉన్నప్పుడు. గోదావరి వరద జలాలను రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల అవసరాల కోసం తరలించేందుకు డీపీఆర్ తయారు చేసే బాధ్యతను వాప్కోస్‌కు అప్పగిస్తూ 2016 ఏప్రిల్ 16న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నంబరు 262ను జారీ చేసింది. ప్రకాశం బ్యారేజీ నుంచి పెదగంజాం వయా కమ్మమూర్ కెనాల్ వరకు నీటి తరలింపు, గుండ్లకమ్మ రిజర్వాయర్ నుంచి సంగం బ్యారేజీకి వరదజలాల తరలింపు కోసం మరో డీపీఆర్ తయారీ బాధ్యతను అదే వాప్కోస్‌కు అప్పగిస్తూ ఏపీ ప్రభుత్వం 2018 మార్చి 29న జీవోఆర్‌టీ నం.230 విడుదల చేసింది. ఆనాడు తెలంగాణ నీటిపారుదల మంత్రిగా ఈ జీవోల గురించి నోరెత్తని హరీశ్‌రావు.. ఇప్పుడు పెద్దపెద్ద ఉపన్యాసాలిస్తున్నారు. గోదావరి నుంచి పెన్నా పరీవాహక ప్రాంతానికి 400 టీఎంసీల నీరు తరలించడానికి నాలుగు ప్రత్యామ్నాయాలను వాప్కోస్ డీపీఆర్‌లో సూచించింది. బనకచర్ల.. పెన్నా బేసిన్‌లో ఒక భాగమే. కానీ ఆ డీపీఆర్ గురించి ఆనాడు భారాస ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అలా దానికి 2016లోనే పునాది పడింది. అదే ఏడాది జరిగిన ఎపెక్స్ కౌన్సిల్ సమావేశంలోనూ గోదావరి జలాల తరలింపునకు అప్పటి సీఎం కేసీఆర్ అంగీకరించారు.

### భారాస కంటే 95 టీఎంసీలు ఎక్కువే అడుగుతున్నాం

కృష్ణా జలాల్లో మేం 500 టీఎంసీలు అడుగుతుంటే భారాస తప్పు పడుతోంది. కానీ రాష్ట్రానికి 299 టీఎంసీలు చాలని 2015 జూన్ 18, 19 తేదీల్లో జరిగిన కృష్ణా నదీ యాజమాన్యమండలి సమావేశంలో లేఖ రాసి ఇచ్చింది అప్పటి నీటిపారుదల మంత్రి హరీశ్‌రావే. 2020 డిసెంబరు 19న జరిగిన మరో కేఆర్ఎంబీ మీటింగ్‌లోనూ కృష్ణా జలాలను ఏపీ, తెలంగాణల మధ్య 66:33 నిష్పత్తిలో పంచుకోవడానికి అంగీకరించారు. 2020 డిసెంబరు 22న జరిగిన ఎపెక్స్ కమిటీ సమావేశంలో.. కేడబ్ల్యూడీటీ-2 తీర్పు నోటిఫై చేసేంతవరకూ కేడబ్ల్యూడీటీ-1 తీర్పు ప్రకారం ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీల మేర పంపిణీ చేయడానికి అంగీకరించింది కూడా కేసీఆరే. అయితే అప్పటివరకు తాము చెప్పింది తప్పని గుర్తించి.. కృష్ణా జలాలను ఏపీ, తెలంగాణల మధ్య 50:50 నిష్పత్తిలో పంపిణీ చేయాలని 2023 జులై 10వ తేదీన హరీశ్‌రావు రాష్ట్ర ఆర్థికమంత్రి హోదాలో కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు లేఖ రాశారు. దాని ప్రకారం.. ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన 811 టీఎంసీల్లో 50% అంటే 405.5 టీఎంసీలే. మేం అంతకంటే దాదాపు 95 టీఎంసీలు ఎక్కువగా.. 500 టీఎంసీలు ఇవ్వాలని అడుగుతున్నాం. ఇప్పుడు దీన్ని తప్పుబట్టే వారిని ఏమనాలి? ఈ విషయంలో తీసేసిన తహసీల్దార్లు చేసే విమర్శలను నేను పట్టించుకోను.

### ఆ విషయం వారికే తెలియాలి

తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ అనుమతులు తీసుకుందా? అని కొందరు అడుగుతున్నారు. అది పాత ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టే. కేసీఆర్ దాని డిజైన్ మార్చి కాళేశ్వరం కట్టారు. దానిపై అప్పట్లో ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించారా? లేదా? అన్నది కేసీఆర్, చంద్రబాబునాయుడు, జగన్‌మోహన్‌రెడ్డిలకే తెలియాలి.

### భారాస రుణాన్ని భాజపా తీర్చుకుంటోంది

మోదీకి చంద్రబాబునాయుడు సీట్లు కావాలి. చంద్రబాబు మరోసారి గెలవడానికి బనకచర్ల ప్రాజెక్టు కావాలి. కేసీఆర్ తన పార్టీని బతికించుకోవడానికి ఈ వివాదం కావాలి. గత పార్లమెంటు ఎన్నికల్లో భారాస అవయవదానం మాదిరి.. తన సీట్లు త్యాగం చేసి భాజపాను గెలిపించింది. కేసీఆర్, హరీశ్‌రావులు ప్రాతినిధ్యం వహించే మెదక్ సీటును కూడా కట్టబెట్టింది. ఆ రుణం తీర్చుకోవడానికి ఇప్పుడు కిషన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. అందుకే మేం నిర్వహించిన అఖిలపక్ష ఎంపీల సమావేశానికి రాకుండా దిల్లీ వెళ్లిపోయారు. మాకంటే ఒకరోజు ముందే జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌లను కలిసి మా ప్రయత్నాలకు అడ్డుపుల్లలు వేసేందుకు ప్రయత్నించారు. రాష్ట్రానికి మంచి చేయడం మాని.. ఆయన భారాసను బతికించేందుకు ప్రయత్నిస్తున్నారు. కిషన్ రెడ్డి ట్యూటర్ కేటీఆరే. కిషన్‌రెడ్డి ఇప్పుడు కేటీఆర్‌కు లైజనింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

### మా ప్రాజెక్టులపై స్పందించని కేంద్రం - సీఎం రేవంత్‌రెడ్డి


ట్రైబ్యునల్ నిర్ణయం ప్రకారం.. గోదావరిలో తెలంగాణకు 968 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 518 టీఎంసీల కేటాయింపులున్నాయి. కానీ మా నీళ్ల వినియోగానికి ప్రాజెక్టులను ప్రతిపాదిస్తే కేంద్రం అనుమతులు ఇవ్వడంలేదు. నేనేమీ రాజకీయ వ్యాఖ్యలు చేయడంలేదు. నాకు ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంది. అందుకే కేంద్ర ప్రభుత్వంలోని ప్రతి వేదిక ముందూ మా వాదనలు వినిపిస్తున్నాం. అన్ని అధీకృత సంస్థలకూ మా బాధలు చెబుతున్నాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒకవైపు చర్చలకు సిద్ధమంటూనే మరోవైపు ప్రీ ఫీజిబిలిటీ నివేదికపై వేగంగా ముందుకెళ్లారు. దాన్ని ఇప్పటికే కేంద్ర మంత్రులకు సమర్పించారు. నేను 18 నెలలుగా క్రమం తప్పకుండా దిల్లీకొచ్చి మా ప్రతిపాదనలను కేంద్ర మంత్రుల ముందుంచుతున్నా వాటిపై చలనం లేదు.

# ఆనందమయ జీవితానికి యోగా

(మొదటి పేజీ తరువాయి)

పేరుతో శుక్రవారం ఉదయం యోగా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎంపీ ఈటల రాజేందర్, సినీ నటి, భాజపా నేత కుష్బు, నటీనటులు మీనాక్షిచౌదరి, సాయిదుర్గాతేజ్, తేజ సజ్జా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ 'యోగాతో యోగ్యులవుతారు. మానసికంగా, శారీరకంగా సమతుల్యం సాధిస్తారు. ప్రస్తుతం ఎంతోమంది పని ఒత్తిడితో సతమతమవుతున్నారు. అన్ని సమస్యలకు ఇది పరిష్కారంగా పనిచేస్తుంది. దీనికి ప్రత్యేకంగా జాతి, మతం లేదు. ఒక్కరోజు కార్యక్రమంలా కాకుండా జీవితంలో భాగం చేసుకోవాలి' అని సూచించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ 'యోగా అంటే శారీరక వ్యాయామం మాత్రమే కాదు. అదొక జీవన ప్రమాణం. శాంతి, క్రమశిక్షణతో కూడిన జీవనానికి యోగా ఎంతో అవసరం. శరీరం, మనసు, ఆత్మను అనుసంధానం చేసే అద్భుత సాధనం. భారత్‌లో పుట్టిన యోగా.. సరిహద్దులు, సంస్కృతి, సంప్రదాయాలను దాటి ఇప్పుడు విశ్వవ్యాప్తమైంది' అని తెలిపారు.





### ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 'మోదీ ప్రధాని అయ్యాక ప్రపంచానికి భారత్ ఇచ్చిన గొప్ప బహుమతి యోగా. ప్రపంచవ్యాప్తంగా 200 దేశాలు, ఆయా ప్రభుత్వాల ఆధ్వర్యంలో దేశాధినేతలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. జూన్ 21న అన్ని ప్రాంతాల్లో యోగాని వేడుకగా నిర్వహించుకోవాలి. విశాఖలో లక్షల మందితో కార్యక్రమం నిర్వహిస్తుండటం సంతోషకరం' అని పేర్కొన్నారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, యువత భారీగా పాల్గొన్నారు. యోగా శిక్షకుడు బ్రిజ్‌భూషణ్ ఆధ్వర్యంలో 'సామూహిక యోగా ప్రొటోకాల్' నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన యోగాసనాల ప్రదర్శన ఆకట్టుకుంది.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మెదక్ జిల్లా తూప్రాన్‌లోని ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు తమ ప్రదర్శనలతో అలరించారు. యోగాసనాలు, యోగా దేని ప్రతిబింబించేలా కూర్చుని ప్రదర్శించిన విన్యాసం ఆకట్టుకుంది.

# బ్యాంకింగ్ వ్యవస్థలోనే లోపాలున్నాయి

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థలో లోపాలున్నాయని ఓ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యానించింది. బ్యాంకు అధికారులు వేల కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేస్తున్నారని, తీసుకున్న వారు ఎగవేస్తుంటే పట్టించుకోవడంలేదని, అదే సమయంలో సామాన్యులపై వివిధ ఛార్జీల పేరుతో భారం మోపుతున్నారని ఆక్షేపించింది. మంజూరుచేసిన అధికారులపైనే వసూలు చేయాల్సిన బాధ్యత పెడితే.. వ్యవస్థలో కొంతయినా మార్పు వస్తుందని పేర్కొంది. హైదరాబాద్ సనత్‌నగర్ ఎస్‌బీఐ బ్రాంచి అధికారులు ముందస్తు చెల్లింపుల పేరుతో, ఎలాంటి సమాచారం లేకుండా ఛార్జీలను మినహాయించుకోవడాన్ని సవాలుచేస్తూ ఉత్తమ్ ధాతు అండ్ ఇస్పాత్ ప్రైవేట్ లిమిటెడ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి శుక్రవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, ఆస్తులను హామీగా ఉంచి తీసుకున్న రుణాన్ని ముందుగానే చెల్లించినందుకుగాను రూ.1.16 కోట్లు కంపెనీ ఖాతా నుంచి బ్యాంకు మినహాయించుకుందన్నారు.



ఇది ఆర్‌బీఐ నిబంధనలకు విరుద్ధమని, జరిమానాతోపాటు వడ్డీతో సహా తిరిగి ఇచ్చేలా ఆదేశాలు జారీచేయాలని కోరారు. వాదనలను విన్న న్యాయమూర్తి బ్యాంకింగ్ వ్యవస్థ లోపభూయిష్ఠంగా ఉందని పేర్కొంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'సాధారణ, మధ్య తరగతి ప్రజలు రుణాలు తీసుకుంటే ఛార్జీల పేరుతో బ్యాంకులు భారం వేస్తున్నాయి. రుణం ముందు తీర్చేసినా, జాప్యం చేసినా జరిమానాల పేరుతో సామాన్యుల నడ్డి విరుస్తున్నాయి. తీసుకున్న గృహరుణం పూర్తయిన తర్వాత.. సంబంధిత డాక్యుమెంట్ తీసుకునేటప్పుడు కూడా ఛార్జీలు చెల్లించాల్సి వస్తోంది. అదే సమయంలో రూ.వేల కోట్ల రుణం తీసుకుని ఎగవేసిన వారి నుంచి వసూలు చేయలేకపోతున్నాయి. మంజూరు చేసిన బ్యాంకు అధికారే వసూలు బాధ్యత కూడా తీసుకోవాలనే నిబంధన ఉంటే రుణాలు సక్రమంగా మంజూరవుతాయి' అని న్యాయమూర్తి పేర్కొన్నారు. ప్రస్తుత కేసులో ఆర్‌బీఐతోపాటు బ్యాంకు అధికారుల వివరణను పరిశీలించాల్సి ఉందన్నారు. ప్రతివాదులైన ఆర్‌బీఐతోపాటు ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీలకు నోటీసులు జారీ చేస్తూ..కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేశారు.



# 5 ముంపు గ్రామాలను తెలంగాణకు ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుంది. లేనిపక్షంలో భారీ వరదలొస్తే ఈ గ్రామాలన్నీ మునిగిపోతాయి. పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వతంగా ముంపు ముప్పు పొంచి ఉంది. పోలవరం స్పిల్‌వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచితే, బ్యాక్ వాటర్ సమస్య తలెత్తి భద్రాచల రామాలయం మునిగిపోయే ప్రమాదం ఉంది' అని పేర్కొన్నారు. పోలవరం ముంపు గ్రామాలపై న్యాయ పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో సీపీఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్, భద్రాచలం డెవలప్‌మెంట్ ఫోరం, ఐదు గ్రామ పంచాయతీల హక్కుల సాధన సమితి నాయకులు జంగిలి సంపత్, ఆవులూరి సత్యనారాయణ, దాసరి బాలకృష్ణ, రాసాల నర్సయ్య, గొల్లపల్లి శివ, కాటిబోయిన ఆనంద్‌తోపాటు..వివిధ ప్రజాసంఘాల నాయకులు వీరన్న, రూప్‌సింగ్, లోకిని రాజు, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను ప్రగతి ఎజెండా సమావేశంలో ప్రధాని ముందుంచి, పరిష్కారానికి కృషి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాస్తున్నట్లు ప్రకటించారు.

# తెలంగాణ నీటివాటాను తాకట్టు పెట్టింది కేసీఆరే

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేయడానికి టికెట్ ఎవరికివ్వాలనేది పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని చెప్పారు. 2023లో జరిగిన సాధారణ ఎన్నికల్లో అక్కడ అజారుద్దీన్ పోటీ చేసినందున, ఉప ఎన్నికలో మళ్లీ తానే పోటీ చేస్తా అని ఆయన అన్నారని దానిలో తప్పేముందన్నారు. అజారుద్దీన్ చెప్పిందే అంతిమం కాదని, పార్టీ జాతీయ ఎన్నికల కమిటీకి పేర్లు పంపుతామని, ఆ తర్వాత అధిష్ఠానం తీసుకునే నిర్ణయమే అంతిమమని మహేశ్‌కుమార్‌గౌడ్ వివరించారు. గతంలో వైఎస్ పాలనలో సిటింగ్ ఎమ్మెల్యే చనిపోతే వారి కుటుంబం నుంచి ఎవరైనా బరిలో ఉంటే పోటీ పెట్టవద్దనే సంప్రదాయం తీసుకొస్తే కేసీఆర్ దానిని పాటించలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్ అమలు చేయాలనేదే తమ ఉద్దేశమని, కానీ కోర్టు తీర్పు వచ్చిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మంత్రులను ఈ అంశంపై మాట్లాడొద్దని సూచించినట్లు ఆయన తెలిపారు. కొండామురళి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ఇరు వర్గాల నుంచి ఫిర్యాదులు వచ్చాయని, వాటిపై విచారణ చేసిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు.

### 24న గాంధీభవన్‌లో నూతన కమిటీల సమావేశం

తన అధ్యక్షతన గాంధీభవన్‌లో ఈ నెల 24వ తేదీ ఉదయం 11 గంటలకు పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ, పీసీసీ సలహా కమిటీ సమావేశాలు జరుగుతాయని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఆ తర్వాత నూతనంగా నియమితులైన పీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి నియామక పత్రాలను అందిస్తామన్నారు.

# భద్రకాళి అమ్మవారి బోనాలు వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

ఈవో, వేదపండితులు పలుమార్లు పునరుద్ఘాటించారు. స్థానిక రాజకీయ వైషమ్యాలను కొందరు పవిత్ర కార్యానికి ముడిపెట్టి ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులు సృష్టిస్తారేమోనన్న అనుమానాలున్నాయి. అందుకే బోనాలను తాత్కాలికంగా నిలిపేశాం. తగిన సమయంలో వైభవంగా నిర్వహిస్తాం" అని స్పష్టం చేశారు. సచివాలయంలో తనను కలిసిన విలేకరులతో మంత్రి సురేఖ చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డిలపై విమర్శలు చేశారు. "గోదావరి పుష్కరాల నిర్వహణకు తెలంగాణకు రూ.200 కోట్లు ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశాం. నిధుల విషయమై కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు చొరవ చూపాలి" అని మంత్రి సురేఖ కోరారు.

అర్చక, ఉద్యోగ సంక్షేమ నిధి నుంచి 18 మంది ఉద్యోగులకు గ్రాట్యుటీ, వైద్య సహాయం కోసం రూ.32 లక్షల చెక్కును దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం అందించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ డైరెక్టర్ వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, భారాసలపై పోరాటం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

పుట్టడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారు. ఇది గత భారాస, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల పాపమే. ఆ పార్టీల చేతకానితనం, అసమర్థత కారణంగానే రాష్ట్రం అప్పులపాలైంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్, భారాస నాటకాలాడుతున్నాయి. న్యాయమూర్తులు, వ్యాపారులు, సినీ నటులు, ప్రతిపక్ష నాయకులతో పాటు భాజపా కార్యాలయంలో పనిచేసే సిబ్బంది, నాయకులు, సోషల్ మీడియా బృందం ఫోన్లనూ ట్యాప్ చేశారు. దీనిపై రేవంత్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ విచారణ కోరారు. అధికారంలోకి వచ్చాక మాటమార్చారు. 11 ఏళ్ల మోదీ పాలనలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేయాలి. మరుగుదొడ్లు, వైకుంఠధామాల నిర్మాణం, ఇతర అభివృద్ధి అంతా కేంద్ర నిధులతో జరిగిందే. రాష్ట్రంలో 42 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నాం. భారాస, కాంగ్రెస్‌ల పాలన తీరు చూశాక ప్రజలంతా భాజపా వైపు చూస్తున్నారు. జిల్లాల్లో అనేకమంది పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ముఖ్యమైన నాయకులు కూడా రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే పార్టీ జిల్లా శాఖలకు కొత్త అధ్యక్షులు ఎన్నిక కావడం, వారిలో యువత ఎక్కువ మంది ఉండటం పార్టీకి బలంగా మారింది. జూన్ 25న ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సందర్భంగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి" అని కిషన్‌రెడ్డి అన్నారు.

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ అన్నారు. కీలక నేతలంతా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాలని, ఎన్నికలకు రూట్‌మ్యాప్ సిద్ధం చేయాలని సూచించారు. నెలాఖరు వరకు ఎన్నికల ఇన్‌ఛార్జుల నియామకం పూర్తి చేయాలన్నారు. జులై మొదటి వారంలో రాష్ట్రస్థాయిలో మరో కార్యశాల నిర్వహిస్తామని తెలిపారు. ఆ తర్వాత జిల్లా, మండల స్థాయిల్లో వర్క్‌షాప్‌లు ఉంటాయన్నారు. మెజారిటీ స్థానాల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, జి.నగేశ్, ఆర్.కృష్ణయ్య, భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ అభయ్ పాటిల్, సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, సీనియర్ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# నల్లబెల్లి బీజేపీ మండల వికసిత్ భారత్ మండల సంకల్ప సభ: ముఖ్య అతిథి డాక్టర్ రాణా ప్రతాపరెడ్డి

**నల్లబెల్లి జూన్ 20 (ప్రజా తీర్పు)**

భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడి దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సేవా - సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణయాలను ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసేలా నల్లబెల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి,నర్సంపేట నియోజకవర్గ నాయకులు డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టి 11 సంవత్సరాలు వికసిత్ భారత్ అమృతకాలం సేవా - పరిపాలన,సుపరిపాలన సందర్భంగా దేశ ప్రధాని తీసుకున్నటువంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలను పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా రచ్చబండ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు విస్తృత ప్రచారం చేస్తూ, అదేవిధంగా రాబోయే స్థానిక ఎలక్షన్లకు సిద్ధంగా ఉండాలి ప్రతి బూత్ అధ్యక్షులు ఒక సైనికుడి గా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మోడీ ప్రభుత్వం డిజిటల్ ట్రాన్సాక్షన్ లో 100 శాతం అధిగమించి. భారత ప్రభుత్వం 40శాతం సంకల్పం సాధించిందని చెప్పారు. మోడీ ప్రభుత్వం 80 శాతం ప్రజలకు ప్రతి వ్యక్తికి 5 కేజీల బియ్యం చొప్పున ఆహార భద్రత కార్డు కలిగిన ప్రజలందరికీ ఉచితంగా



అందిస్తుందన్నారు. 370 ఆర్టికల్ భారతదేశంలో అంతర్భాగం అని దీనిని ఎవరు విడదీయరన్నారు.అయోధ్య రామ మందిరం పూర్తి చేయడంలో ప్రధానమంత్రి మోడీ కృషి అమోఘం అన్నారు.ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదాన్ని నలిపివేశారని ఇది మోడీ ప్రభుత్వం ఘనత అన్నారు. 2014 నుండి 2024 వరకు రైతులకు బిజెపి ప్రభుత్వం చేపట్టి న ఎంఎస్పి ద్వారా రైతులు రెట్టింపు ఆదాయం పొందారని పేర్కొన్నారు. పిఎం కిసాన్ ద్వారా దేశంలో 12 కోట్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీను,జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్, మహబూబాబాద్ పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి,మండల కమిటీ సభ్యులు బూత్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు

**ఖానాపురం మండలం జూన్ 20 (ప్రజాతీర్పు)**

బుధరావుపేట గ్రామంలో షేక్ ఉజ్మ నజీర్, జీల్లోజు రమ ఉపేంద్ర చారి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేశారు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేద వాడి కళ నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అర్హులైన ప్రతి పేద వాడికి ఇల్లు తప్పకుండా 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని అన్నారు..ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బుధరావు పేట గ్రామంలోఇళ్ళ నిర్మాణానికి ముగ్గు పోసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్,ఖానాపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధుసుధన్ రావు,ఓబీసీ సెల్ ఖానాపూర్ మండల ప్రధాన కార్యదర్శి సింగు శ్రీనివాస్ బుధరావుపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్కే లాల్ సాహెబ్, సమన్వయ కమిటీ అధ్యక్షుడు పల్స రమేష్,బుధరావు పేట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎస్కే నజీర్ సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు ఎన్ఎస్యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ ఇరువైపులా పిచ్చి మొక్కలు: మాజీ కౌన్సిలర్ సదానందం

**నర్సంపేట జూన్ 20 (ప్రజా తీర్పు)**

1వ వార్డు 2వ వార్డు పరిధిలోని సిసి రోడ్డులకు డ్రైనేజ్ కాలువలో ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి..విషపు పురుగులు మురికి నీరు దుర్వాసనతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని. మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మున్సిపల్ కమిషనర్ శానిటైజేషన్ ఇన్స్పెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో..వారు స్పందించి మున్సిపల్ సిబ్బందిని పంపించగా. మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం దగ్గరుండి సిబ్బంది చేత 1వ వార్డు 2వ వార్డు, సోషల్ వెల్ఫేర్ స్కూల్ పరిధిలోని మురికి కాలువలు సిసి రోడ్లకు ఇరువైపు పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి,మురికి కాలువల శుభ్రం చేయించడం జరిగింది.




## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిబంధనలకు విరుద్ధమ

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 20**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం మున్సిపాలిటీ కార్యాలయం ప్రహరీ గోడ యందు గల ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మించడానికి కారకులు ఎవరు? ప్రోత్సహించింది ఎవరు? ఈ యొక్క నిర్మాణం చేసిన క్యాంటీన్ ఎవరిది ప్రభుత్వానిదా అక్రమ కబ్జా చేసి కట్టిన కబ్జారాయునిదా? ప్రభుత్వ వనరులతో ప్రైవేట్ వ్యక్తి నిర్మాణానికి ఎలా వర్తిస్తుంది ఈ యొక్క మహిళా శక్తి క్యాంటీన్ కిరాయి ప్రభుత్వానికి వస్తుందా ప్రైవేట్ వ్యక్తి జేబులోకి వెళ్తుందా? మెయిన్ రోడ్డు కు ఐదు ఫీట్ల తరువాతనే నిర్మించడానికి మహిళా శక్తి క్యాంటీన్ కట్టడానికి ప్రభుత్వ జీవోలు వర్తించవా బెల్లంపల్లి పట్టణంలో పేద ప్రజలు చిన్న రూములు నిర్మించుకుంటే హడావిడి హంగామా చేసి %జీజదీ% లతో వెంట వచ్చి కూల గొట్టే బెల్లంపల్లి మున్సిపల్ అధికారులు మున్సిపల్ కార్యాలయంలోనే అక్రమంగా నిర్మించినప్పుడు వీరికి ప్రభుత్వ జీవోలు, రాజ్యాంగబద్ధంగా నిర్మించాలని ఏమన్నా సొంతగా రాజ్యాంగం రాశారా బెల్లంపల్లి మున్సిపాలిటీ అధికారులకు?

జిల్లా కలెక్టర్ గారు నిబంధనలకు విరుద్ధంగా ఈ యొక్క ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం యందు అక్రమ కట్టడానికి అనుమతులు ఇచ్చిన మున్సిపల్ అధికారులపై చట్టరిత్యా చర్యలు తీసుకోగలరు.. %వీణ% అఫ్జల్ బెల్లంపల్లి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్

## మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో ఆర్డీవోకు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి బి వెంకటేష్ జూన్ 20**




మంచిర్యాల జిల్లా మాదిగ హక్కుల దండోరా ఆద్వర్యంలో బెల్లంపల్లి %=ఱూ% మరియు మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రాలు మాదిగ హక్కుల దండోరా %వీఎణ% ఆద్వర్యంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఎనగందుల శివాజీ గారి అధ్యక్షతన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాదిగ మాట్లాడుతు పట్టణంలోని నంబర్ 2 ఇంక్లైన్ బస్తి.సుభాష్ నగర్ బస్తీల్లో విచ్చల విడిగా తిరుతున్న పందుల వలన తేది.18 05 2025 నాడు అబం శుభం తెలియని ఒక పసి బాలుడు మరణించడం చాల బాధాకరం అని అందులో ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం ఉందని ఒక ఆటో డ్రైవర్ నిర్లక్ష్యానికి ఒక నిండు ప్రాణం బలి అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు దీనికి కారణం అయిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాదిగ హక్కుల దండోరా %వీఎణ% డిమండ్ చేశారు అదే కాకుండ పట్టణంలో శాంతి ఖని మైన్ కు డ్యూటీ లకు వెళ్ళే కార్మికులకు కూడా పందుల వలన. కుక్కల వలన .అవుల వలన.చాల ఇబ్బంది అవుతుందని అన్నారు ముఖ్యంగా సింగరేణి కార్మికులు డ్యూటీ సమయాలలో డ్యూటీ కి వెళ్తుంటే రోడ్ల మీద పందులు.అవులు కుక్కలు అడ్డం వచ్చిన కారణంగా తీవ్రంగా ప్రమాదాల బారిన పడుతున్నారు . కొందరు కార్మికులు మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు అదే విధంగా రానున్న వర్షాకాలం కారణంగా ఈ పందులు విచ్చల విడి తిరగడం వాతావరణం కలుషితం అయ్యి దోమలు వ్యాప్తి చెంది ప్రజారోగ్యం దెబ్బతింటుందని అలానే ప్రజలు,డెంగ్యూ.మలేరియా. డయేరియా వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని అన్నారు వెంటనే సంబధిత అధికారులు పందులు.కుక్కలు.ఆవులు రోడ్ల మీద తిరుగకుండ చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరారు. లేని పక్షంలో పట్టణంలోని అన్ని ప్రధాన బస్తీ వాసులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంగారపు రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుషణపల్లి నారాయణ రాష్ట్ర సీనియర్ నాయకులు అరికిళ్ల దుర్గయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి రాజ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లె నవీన్ నియోజక వర్గ అధ్యక్షుడు గోగర్ల శేఖర్ నియోజక వర్గ చెరికల ఇంచార్జి గొమాస రాజం ప్రధాన కార్యదర్శి దళిత సంఘాల ఐక్య వేదిక ఎనగందుల శివాజీ పట్టణ అధ్యక్షుడు సంగే సారయ్య పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బెజ్జాల సంపత్ పట్టణ కార్యదర్శి ఏల్తూరి సురేష్ పట్టణ కార్యదర్శి అరేపల్లి సతీష్ పట్టణ నాయకులు గోగర్ల రమేష్ తదితరలు పాల్గొన్నారు

## హుజురాబాద్ కు, ఏ.టీ.సి సెంటర్ మంజూరు

- విద్యా వ్యవస్థలో సరికొత్త అధ్యయనం ఫలించిన ప్రణవ్ కృషి
- ముఖ్యమంత్రి.కి కృతజ్ఞతలు తెలిపిన ప్రణవ్

హుజురాబాద్ నియోజకవర్గానికి ప్రభుత్వం ఏ.టి.సి.(అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) మంజూరు చేయడం పట్ల హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై దృష్టి వహిస్తుందని,ఈ . సెంటర్ మంజూరు కావడం వల్ల గ్రామీణ ప్రాం తాల్లోనీ యువతీ,యువకులకు వారిలోని నైపుణ్యాన్ని వెలికితీయడానికి, ఉద్యోగ కల్పనకు ఎంతగానో ఉపయో గపడు తుందని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పకుండా, యువత భవిష్యత్‌కు సంబంధించి ప్రత్యేక దృష్టిసారిస్తానని, నిరుద్యోగ యువతి,యువకులకు అండగా ఉంటానని, అన్నారు.


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

## మందమర్రిలో నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత - ఇద్దరు నిందితుల అరెస్ట్

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 20**




పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, మంచిర్యాల జిల్లా మందమర్రి సర్కిల్ పరిధిలో నకిలీ విత్తనాల అమ్మకాలను అరికట్టే లక్ష్యంతో, మందమర్రి పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఒక సంయుక్త ఆపరేషన్ నిర్వహించారు. ఈ రోజు ఉదయం, కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేని నకిలీ పత్తి విత్తనాలను అక్రమంగా రైతులకు విక్రయిం చడానికి ప్రయత్నిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు, మందమర్రి (%ూనూ%) ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి మరియు వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ ముత్యం తిరుపతిలతో కూడిన బృందం ఊరు మందమర్రి గ్రామ సమీపంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద తనిఖీలు నిర్వహించింది. తనిఖీల సమయంలో, ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి విచారించగా, వారి వద్ద ఎలాంటి పత్రాలు, బిల్లులు, లేబుల్స్ లేని 40 కిలోల నకిలీ పత్తి విత్తనాల బస్తాను గుర్తించడం జరిగింది. సుమారు ?1,00,000/లక్ష రూపాయల విలువ చేసే ఈ నకిలీ విత్తనాలను తక్షణమే స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను మందమర్రి మండలం, బురదగూడెం గ్రామానికి చెందిన మువ్వ గౌతమ్ మరియు ముంద్రు మణి గా గుర్తించారు. విచారణలో, వారు ఈ విత్తనాలను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు అంగీకరించారు. మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించి నకిలీ విత్తనాలను పట్టుకున్న మందమర్రి పోలీస్ బృందాన్ని, ముఖ్యంగా ఏఎస్ఐ (%ూూ×%) కె. మల్లేష్, కానిస్టేబుళ్లు జె. విశ్వనాథ్, సురేందర్, మరియు చైతన్య కుమార్ లను మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి అభినందించారు. వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు, రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించిన తీరును ఆయన, ప్రశంసించారు. రైతులకు విజ్ఞప్తి: ఈ సందర్భంగా పోలీస్ శాఖ రైతాంగానికి ఈ క్రింది సూచనలు జారీ చేస్తోంది: పత్తి విత్తనాలను ప్రభుత్వం గుర్తించిన అధీకృత డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలి. కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి. విత్తన ప్యాకెట్‌పై లాట్ నంబర్, కాలపరిమితి వంటి వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోవాలి. ఎవరైనా తక్కువ ధరకు లూజు విత్తనాలు అమ్ముతామని వస్తే, వారిని నమ్మవద్దు.అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని వెంటనే స్థానిక పోలీసులకు లేదా వ్యవసాయ అధికారులకు తెలియజేయాలి, అని మందమర్రి ఎస్సై రాజశేఖర్ రైతులను కోరారు.

# గాజర్ల రవి. కి నివాళులర్పించిన పుల్లూరి స్వప్న సదానందం...

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్: 20: శుక్రవారం:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి, కిట్టుకూరు అడవి ప్రాంతంలో ఈనెల (18).వ తేదీన తెల్లవారుజామున జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ ,ఒడిస్సా ,ఏ.ఓ.బి దండకారణ్యం, ఇంచార్జ్, గాజర్ల రవి ,అలియాస్ గణేష్, అలియాస్ ఉదయ్ ,స్వగ్రామం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామంలోని ఆయన నివాసానికి శుక్రవారం రోజున పార్థివ దేహాన్ని, తీసుకురాగా.. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం హాజరై,,.. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, ఏ.ఓ.బి దండకారణ్యం, ఇంచార్జ్ గాజర్ల రవి ,అలియాస్ గణేష్, అలియాస్ ఉదయ్, మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న, సదానందం మాట్లాడుతూ.... ఊర్లలో భూస్వామ్య పెత్తందారులు ,దొరల ఆగడాలు, భరించలేక పీడిత ప్రజలు



పడుతున్న ఇబ్బందులను భరించలేక ( 40 )సంవత్సరాల క్రితం గాజర్ల రవి ,(అలియాస్ గణేష్) ,(అలియాస్ ఉదయ్) అజ్ఞాతంలోకి వెళ్లి మావోయిస్టు పార్టీలో చేరారు, దళ సభ్యుడు నుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించి కేంద్ర కమిటీ సభ్యుడి దాకా ఎదిగి ఎన్ కౌంటర్ లో మరణించారని, వారి కుటుంబం మొత్తం పీడిత ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ,మావోయిస్టు పార్టీలోకి వెళ్లారని వారి పెద్దన్న (గాజర్ల సారయ్య) సుదీర్ఘకాలంగా మావోయిస్టు పార్టీలో పనిచేసి ,గతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందాడని , ఆయన.చిన్న తమ్ముడు గాజర్ల అశోక్ అలియాస్ (ఐతు) మావోయిస్టు పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేసి అనారోగ్యం కారణాలతో, గత రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వానికి లొంగిపోయారు. ప్రస్తుతం, గాజర్ల అశోక్ అలియాస్( ఐతు) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ ప్రభుత్వం, భారత ప్రధాని నరేంద్ర మోడీ , కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ఆపరేషన్ కగార్ పేరుతో అడవులలో నిక్షిప్తమై ఉన్న సహజ కనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే,మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న ,ఆదివాసి, గిరిజన, దళిత , బడుగు,బలహీన వర్గాల బిడ్డలను, తాడిత, పీడత, ప్రజల హక్కుల కోసం స్వచ్ఛందంగా, పనిచేస్తున్న మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్ల.పేరుతో చిత్రహింసలు పెట్టి పిట్టల లాగా కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు తమ సిద్ధమని ప్రకటించినప్పటికీ కూడా, కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పీడద ప్రజల కోసం పోరాటం చేసి, ఎన్ కౌంటర్ లలో మరణించిన మావోయిస్టుల ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి ఆశయాలు వృధా కావని సదానందం అన్నారు.

# బీద ప్రజలకు ఉపయోగపడే పథకాలు తెస్తామని మానిఫెస్టోలో చేసిన వాగ్దానం ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాము



- రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన మరియు గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి

**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి (జూన్, 21)**

సిద్దిపేట పట్టణంలోని కొండా భూదేవి గార్డెన్స్ లో రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన మరియు గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగ సిద్దిపేట శాశనసభ నియోజకవర్గ పరిధిలోని మండలాల ఇందిరమ్మ గృహల 2 వ విడుత 2840 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు ప్రొసీడింగ్స్ అందించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లడుతూ, బీద ప్రజలకు ఉపయోగపడే పథకాలు తెస్తామని మానిఫెస్టోలో చేసిన వాగ్దానం ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాము. 8 లక్షల కోట్ల అప్పు ఉన్నపటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాము. ఆరోజుల్లో ఇందిరమ్మ గరీబీ హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలన పథకాలను తీసుకు వచ్చింది. 12 సంవత్సరాలక్రితం ఇందిరమ్మ పేరుతో ఇల్లు ఇచ్చాము. ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో ఇల్లు కట్టుకోవాలనే ప్రజల ఆలోచనల ప్రకారం లబ్ధిదారులకే ఐదు లక్షల రూపాయలు ఇల్లు కట్టుకోవడానికి అందిస్తున్నాము. దళితులకు అదనంగా మరో లక్షా ఇస్తాము. 600 చదరపు ఫీట్లలోపు ఇండ్లు నిర్మించుకోవాలి. 12 వేల ఇండ్లు జిల్లాకు మంజూరు చేసాము. సిద్దిపేట నియోజకవర్గంకు 3000 ఇండ్లు మంజూరు చేసాము. ప్రతీ సంవత్సర 3500 ఇండ్లు చొప్పున అందరికి ఇస్తాము. అవసరమైతే జిల్లాకు ఎక్కువ వచ్చేలా సీఎం తో మాటాడుతా. రైతులకు ఉచితంగా కరంట్ అందిస్తున్నాము. 200 యూనిట్ల వరకు ఉపయోగిస్తున్న 1 లక్షా 78 వేల గృహలకు జిల్లాలో ఉచిత కరంట్ ఇస్తున్నాము. ఆరోజుల్లో దీపం పథకం ద్వారా గ్యాస్ ఇచ్చాము. 33వేల కోట్ల ఉచిత బస్ ప్రయాణం మహిళలు చేశారు. 23 వేల కోట్ల రూపాయలు రైతు ఋణమాఫీ చేసాము. 10 వేల కోట్ల రైతు భరోసా సాయం వారం రోజుల్లో పడుతుంది. కోవిడ్ సమయంలో వైద్యానికి పేద ప్రజల పడ్డ కష్టాలను చూసి ప్రభుత్వం రాగానే 10 లక్షల వరకు పెంచి రాజీవ్ ఆరోగ్య శ్రీ సీఎం ప్రత్యేక చొరువతో ప్రభుత్వం ఇస్తుంది. అదనంగా ఖర్చు ఐతే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నాము. 200 కోట్లతో జిల్లాకు ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించేందుకు సీఎం ఒప్పుకున్నారు. 500 రూపాయల బోనస్ తో సన్నవడ్లను పండిస్తున్న రైతులకు లబ్ధిచర్చుతున్నాము. రాజీవ్ యువకిరణం పథకం ద్వారా లబ్ధిచేకూరుస్తాము. 1 లక్షా 70 వేల కోట్ల విదేశీ పెట్టుబడులు వస్తున్నాయి. వాటితో యువతకు ఉపాధి లభిస్తుంది. జిల్లాలో అడ్వాన్స్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాచేస్తాము. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా అందిస్తాము. ప్రజాపాలన అంటేనే ప్రజలకు మంచి పాలన అందించడం కాబట్టి ప్రభుత్వం ప్రజలకు మంచిపాలనా అందించడమే లక్ష్యంగా పనిచేస్తుంది. జిల్లా కలెక్టర్ కే. హైమవతి మాట్లడుతూ ఇల్లు అనేది గౌరవానికి చూచిక

అడుగగానే ఇందిరమ్మ %. %జిల్లా మొత్తం 12500 ఇండ్లు మంజూరవ్వగా సిద్దిపేట నియోజకవర్గంలో 3000 పైగా ఇండ్లు మంజూరయ్యాయి. రేపటినుండి ముగ్గు పోయించుకొని 6 నెలల్లో పూర్తి చేసుకోని గృహప్రవేశం చేసుకోవాలి. ఇండ్ల నిర్మాణానికి అయ్యే బిల్లులు సమయానికి వచ్చేలా అధికారులతో సమీక్కిషిస్తూ కృషి చేస్తా. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్, సిద్దిపేట మున్సిపల్ ఛైర్ పర్సన్ కడవేర్గు మంజులా రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, సిద్దిపేట ఆర్డీఓ సాధానందం, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు**

శేరిలింగంపల్లి డివిజన్ సమగ్ర, సంతులిత, అభివృద్దే తన ధ్యేయం అని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల హెచ్ఏఎల్ కాలనీలో హెచ్ఎండిఏ నిధులు ద్వారా రూ. 4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మెన్ అరిక పూడి గాంధీ తో కలిసి పాల్గొని శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రతీ కాలనీలో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని, స్థానికవాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని, డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ ఏఈ క్రాంతికిరణ్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్ యాదవ్, హాల్ కాలనీ సొసైటీ ప్రెసిడెంట్ పరశు రామ్, జనరల్ సెక్రటరీ సిద్దయ్య, శంకర్, నరేంద్ర, కిషోర్ సుబ్బారెడ్డి, లింగారెడ్డి, మల్లేష్ యాదవ్, పవన్, శశాంక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు....

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం.....

**కురవి మండలం, జూన్ 20 ( ప్రజా తీర్పు)**

మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత డాక్టర్ రామచంద్రనాయక్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ ఆదేశాల మేరకు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఇల్లు చెందాలని ఉద్దేశంతో పేదవాడి కలను నిజం చేయాలని ఉద్దేశంతో శుక్రవారం కురవి మండలం తిరుమలాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనకటి వీరన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం మాట్లాడుతూ..... ప్రతి పేదవాడికి కల ఇందిరమ్మ ఇండ్లు ఆ కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాము అని అన్నారు.



## గొట్లమిట్టలో రెవెన్యూ సదస్సు

**( ప్రజాతీర్పు ప్రతినిధి కోహెడ జూన్ 20)**

రైతు సంక్షేమ%శీ%, భూసమస్యల పరిష్కారం ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా శుక్రవార%శీ% కోహెడ మండలం గొట్లమిట్ట గ్రామంలో తాసిల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్ గిర్దావర్ సురేందర్ ఆధ్వర్యంలో జరిగింది. కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మల జయరాజు వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు వినియోగించుకోవాలని నిర్మల జయరాజ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాధ్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాతల శివరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ధర్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి వెలుపుల వెంకటస్వామి నాయకులు బందేల బాల కిషన్, గమాజీ సర్పంచ్ చింతలపల్లి ప్రతాపరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు రాచూరి శ్రీనివాస్ రావు, కందుకూరి రాములు ఉపాదక్షులు నాంపల్లి వెంకయ్య ,ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు కందుకూరి దినేష్ చుంచు మల్లయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గ్రూప్ 1పై చివరిదాకా న్యాయపోరాటం చేయండి

- మీ సమస్య పరిష్కారం అయ్యే వరకు అండగా ఉంటా
- కేంద్ర మంత్రి బండి సంజయ్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 20)**

గ్రూప్ 1 పరీక్షల్లో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ఆందోళనలు నిర్వహిస్తున్న అభ్యర్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అండగా నిలిచారు. గ్రూప్ 1 అభ్యర్థులు చేస్తున్న న్యాయ పోరాటానికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశంపై న్యాయ పోరాటం చేయాలని సూచించారు. న్యాయ పోరాటంలో పూర్తిగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. శుక్రవారం పలువురు గ్రూప్ 1 అభ్యర్థులు కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయానికి విచ్చేసి కేంద్ర మంత్రిని కలిశారు. గ్రూప్ 1 పరీక్షల్లో జరిగిన అక్రమాలను వివరించారు. ఉర్దూ మీడియంలో మెటీరియల్ అందుబాటులో లేనప్పటికీ ఆ మీడియంలో పరీక్షలు రాసిన వారిలో సింహభాగం అర్హులుగా ప్రకటించారని వాపోయారు. ఒకే సెంటర్ లో పరీక్ష రాసిన వారే ఎక్కువగా అర్హత సాధించడంపట్ల అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ విషయంలో తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించామని, అండగా నిలవాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ గ్రూప్ 1 పరీక్షల్లో అక్రమాలు జరిగిన విషయంపై జరుగుతున్న పోరాటంలో పూర్తిగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కష్టపడి చదువుకున్న అభ్యర్థులు మాత్రమే ఉద్యోగాలకు అర్హులని, అక్రమాలకు తావివ్వకుండా పరీక్షలు నిర్వహించాలన్నదే తమ అభిమతమని చెప్పారు. ఈ విషయంలో వాస్తవాలు నిగ్గు తేలి అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు న్యాయస్థానాల్లో పోరాడాలని సూచించారు. ఈ విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

## పేదలకు భారంగా మారిన ఇసుక ధరలు

- ఇందిరమ్మ ఇళ్ల లబ్బిదారులకు ఇసుక ఫ్రీ గా అందించాలి
- ఇసుక దోపిడీ పై ప్రణవ్ బాబుస్పందించాలి

**ప్రజాతీర్పు ప్రతినిధి హుజురాబాద్**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక అందించే విషయం లో కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు చొరవ చూపాలని హుజురాబాద్ లోని ఇందిరమ్మ లబ్ధిదారులు కోరుతున్నారు. పది రోజుల క్రితం ఒక్కో ట్రిప్పుకు 2500 వసూలు చేసిన ఇసుకను అక్రమంగా సరఫరా చేస్తున్న వ్యక్తులు ఇందిరమ్మ ఇళ్ళు ముగ్గులు పోసుకున్న ఇళ్ల లబ్ధిదారులపై ఏకంగా ఒక్కో ట్రిప్పుకు అదనంగా 2000 పెంచి 4500లకు పోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ను ఫ్రీ గా అందిస్తుందని ప్రచారం జరిగిందని, నిర్మాణాలు ప్రారంభం చేసుకుంటున్న నేపథ్యంలో ఇసుక ధరలను బ్రోకర్లు ఆ. ఆ ఆమాంతంగా పెంచారాని లబ్ధిదారులు వాపోతున్నారు. ప్రభుత్వం ద్వారా ఆన్లైన్ లో ఇసుక తెచ్చుకుంటే 3000 అవుతుందని, అక్రమంగా తీసుకువచ్చే దళారులు 4500 వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు తక్కువ ధరతో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక ను అందెంచే విషయంలో కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు



## సర్పంచ్ గా గెలిచి ముల్కనూరు అభివృద్ధి చేస్తా

### కాంగ్రెస్ సీనియర్ నేత గుడికందుల శంకరయ్య

**భీమదేవరపల్లి, జూన్ 20 ( ప్రజా తీర్పు విలేఖరి)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ జనరల్ అయినా తాను సర్పంచిగా పోటీ చేసి గెలుపొందుతానని ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు గుడికందుల శంకరయ్య పొస్టర్ చేశారు శుక్రవారం నాడు ఆయన ముల్కనూర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ సామాజిక వర్గం ఎప్పుడు ముల్కన్ సర్పంచి గా లేరని ఈసారి ముల్కనూరు గ్రామం పంచాయతీని బీసీలకు కేటాయించిన, ఓసి లకు కేటాయించిన తాను పోటీ చేయడం ఖాయమని శంకరయ్య స్పష్టం చేశారు తాను సర్పంచ్ గా ఎన్నికైన తర్వాత ముల్కనూర్ గ్రామపంచాయతీ ప్రజలకు సేవలు అందించడమే బాధ్యతగా ప్రవర్తిస్తానని శంకరయ్య హామీ ఇచ్చారు

## జ్యోతినగర్ శ్రీవెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న బండి సంజయ్ దంపతులు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 20 )**



స్థానిక జ్యోతినగర్ లోని శ్రీమహాలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న స్వామివారి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. సతీసమేతంగా స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పూజారులు బండి సంజయ్ దంపతులకు ఆశీర్వచనం అందించారు. స్థానిక కార్పొరేటర్ బండి రమణారెడ్డితోపాటు పలువురు బీజేపీ నాయకులు ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తుంది.

### రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన మరియు గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి

**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, (జూన్ 21,)**



దుబాక పట్టణంలోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గార్డెన్స్ లో రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన మరియు గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగ దుబ్బాక శాశనసభ నియోజకవర్గ పరిధిలోని మండలాల ఇందిరమ్మ గృహల 2 వ విడుత 2617 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు ప్రొసీడింగ్స్ అందించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లడుతూ:- మానిఫెస్టోలో చేసిన వాగ్దానం ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నాము. అర్హత ఉండి ఇప్పుడు మంజూరు కాని వారికి మరో విడుదల మంజూరు చేస్తాము. 600 చదరపు ఫీట్ల కంటే ఎక్కువ కట్టుకుంటే బిల్లులు రావు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తుంది. 1970 వ దశకంలో అప్పటి భారత దేశ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పేద ప్రజలకు భూముల పంపిణీ, ఇండ్ల నిర్మాణం చేపట్టారు. అప్పులు ఉన్నపటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాము. ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో ఇల్లు కట్టుకోవాలనే ప్రజల ఆలోచనల ప్రకారం లబ్ధిదారులకే ఐదు లక్షల రూపాయలు ఇల్లు కట్టుకోవడానికి అందిస్తున్నాము. దళితులకు అదనంగా మరో లక్షా ఇస్తాము. 12 వేల ఇండ్లు జిల్లాకు మంజూరు చేసాము. దుబ్బాక నియోజకవర్గంకు 2600 ఇండ్లు మంజూరు చేసాము. రైతులకు ఉచితంగా కరంట్ అందిస్తున్నాము. 200 యూనిట్ల వరకు ఉపయోగిస్తున్న 1 లక్షా 78 వేల గృహలకు జిల్లాలో ఉచిత కరంట్ ఇస్తున్నాము. ఆరోజుల్లో దీపం పథకం ద్వారా గ్యాస్ ఇచ్చాము. 23 వేల కోట్ల రూపాయలు రైతు ఋణమాఫీ చేసాము. 10 వేల కోట్ల రైతు భరోసా సాయం వారం రోజుల్లో పడుతుంది. కోవిడ్ సమయంలో వైద్యానికి పేద ప్రజల పడ్డ కష్టాలను చూసి ప్రభుత్వం రాగానే 10 లక్షల వరకు పెంచి రాజీవ్ ఆరోగ్య శ్రీ సీఎం ప్రత్యేక చొరువతో ప్రభుత్వం ఇస్తుంది. అదనంగా ఖర్చు ఐతే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నాము. 200 కోట్లతో జిల్లాకు ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించేందుకు సీఎం ఒప్పుకున్నారు. 500 రూపాయల బోనస్ తో సన్నవడ్లను పండిస్తున్న రైతులకు లబ్ధికూర్చుతున్నాము. రాజీవ్ యువకిరణం పథకం ద్వారా లబ్ధిచేకూరుస్తాము. జిల్లాలో అడ్వాన్స్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాచేస్తాము. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా అందిస్తాము. ప్రజాపాలన అంటేనే ప్రజలకు మంచి పాలన అందించడం కాబట్టి ప్రభుత్వం ప్రజలకు మంచిపాలనా అందించడమే లక్ష్యంగా పనిచేస్తుంది.

**జిల్లా కలెక్టర్ కే. హైమవతి కామెంట్స్ :-**

ఈరోజు జిల్లాలో 6600 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు మంత్రివర్యులు చేత లబ్ధిదారులకు అందించడం జరిగింది. ప్రొసీడింగ్ అందుకున్న ప్రతి ఒక్కరు ఆరు నెలల్లోగా ఇల్లు నిర్మించుకోవాలి.

**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కామెంట్లు :-**

పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రావడం సంతోషకరం ఇండ్లు ప్రజల గౌరవంగా బ్రతకడానికి ఉపయోగపడతాయి. ఎస్సీ ఎస్టీలకు అదనంగా ఒక లక్ష రూపాయలు ఇవ్వాలి. ఇప్పుడు ఎంపిక కాని లబ్ధిదారులకు ప్రభుత్వం మరొక అవకాశం కల్పించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ , హౌసింగ్ పీడీ దామోదర్ రావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర క్రీడ సంస్థ చైర్మన్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 20)



ప్రభుత్వ క్రీడా పాఠశాలలో ఆరోగ్యం, భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర క్రీడ ప్రాధికారిక సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి పేర్కొన్నారు.క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముందుకు రావాలనుకునే ప్రవాస భారతీయులు, వ్యాపారులకు ప్రభుత్వం పక్షాన పూర్తి సహకారం అందిస్తామని ఆయన అన్నారు. అలాగే క్రీడా పాఠశాల ఏర్పాటు కోసం స్వచ్ఛందంగా భూమిని కేటాయిస్తే వారు కోరుకున్న పేరు మీద క్రీడా మైదానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. క్రీడాకారులు, విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని శివసేన రెడ్డి హెచ్చరించారు.కరీంనగర్ జిల్లా పర్యటనలలో భాగంగా మానేరు తీరంలో గల క్రీడా పాఠశాలను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర క్రీడా సాధికారిక సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా ఆర్టిఏ సభ్యులు పడాల రాహుల్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని క్రీడామైదానంతో పాటు స్విమ్మింగ్ పూల్ విద్యార్థుల వసతి గదులను, వంటగదిని క్షుణ్ణంగా పరిశీలించిన శివసేన రెడ్డి అక్కడ పరిశుభ్రత నాణ్యత లోపించడం పట్ల సంబంధిత కాంట్రాక్టర్ తో ఫోన్లో మాట్లాడి తీవ్రంగా హెచ్చరించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆరోగ్యకర జీవితం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కాస్మోటిక్స్, మెస్ చార్జీలను పెంచడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మానేరు తీరంలోని స్పోర్ట్స్ స్కూల్ అభివృద్ధి కోసం ఇటీవల జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 20 లక్షల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. ఆ నిధులతో విద్యార్థులకు సౌకర్యవంతమైన పడకలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే జిల్లా క్రీడా పాఠశాలలో మౌలిక వసతుల కోసం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి 10 లక్షల రూపాయలు వెచ్చించడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ క్రీడా పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఉండడం వల్ల క్రీడా పాఠశాల అభివృద్ధి జరుగుతుందని వారి చొరవతో ఇటీవలే స్విమ్మింగ్ పూల్ ఆధునికరించడం జరిగిందని తెలిపినారు. క్రీడా పాఠశాల, క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం ప్రైవేట్ సంస్థలు, ప్రవాస భారతీయులు, వ్యాపారులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. క్రీడాకారులకు ప్రోత్సాహకాలు, స్పోర్ట్స్ కిట్స్ అందజేయడం కోసమైనా, అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఎవరైనా క్రీడా స్ఫూర్తి ఉన్నటువంటి ధనవంతులు, విద్యావంతులు క్రీడా మైదానాల ఏర్పాటు కోసం స్వచ్ఛందంగా మూడు ఎకరాల వరకు భూమి ఇవ్వగలిగితే వారు కోరుకున్న వారి పేరు మీద చిరస్థాయిగా క్రీడా మైదానం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. అలాంటి వారిని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ పక్షాన స్వాగతిస్తున్నామని అన్నారు. కేవలం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మాత్రమే ఈ నిర్ణయం తీసుకుంటున్నామని అన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో చర్చించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో రెండు ఎకరాల స్థలంలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పాఠశాలల బోర్డులపై క్రీడామైదానాల బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 150 నుండి 1080 గ్రామాలలో 300, 400 గజాల స్థలంలో కూడా క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తున్నట్లుగా గుర్తించినామని, వీటన్నిటిపై సమీక్షలు నిర్వహించి కనీసం రెండు ఎకరాల వరకు క్రీడా మైదానాన్ని విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. క్రీడాకారుల వసతి గృహాలలో వారికి శిక్షణ ఇచ్చే వారితోపాటు సంబంధిత ధ్రువీకరించబడిన సిబ్బంది మాత్రమే ఉండాలని, ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా ఉంటున్నట్లు తమ దృష్టికి వస్తే వెంటనే జిల్లా క్రీడా అధికారి నుండి మొదలు ఎవరిని వదిలిపెట్టమని హెచ్చరించారు. క్రీడాకారుల భద్రత, ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రధానమని అన్నారు. శివసేన రెడ్డితో పాటు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పలువురు క్రీడాకారులు శిక్షకులు ఉన్నారు.



## పాక్‌కు చైనా జే-35 స్టెల్త్ ఫైటర్ జెట్స్ భారత్ వద్ద ఇలాంటి యుద్ధ విమానాల్లేవ్

చైనా గత ఏడాది నవంబర్‌లో ఆవిష్కరించిన 40 జే-35 యుద్ధ విమానాలను పాకిస్థాన్‌కు అందించనుంది. అత్యంత వేగంగా పయనించే ఈ ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్‌లను రాడార్ లేదా సోనార్ వ్యవస్థల ద్వారా కనుగొనడం అత్యంత కష్టతరం. ఇటువంటి విమానాలున్న అతికొద్ది దేశాల సరసన పాక్ చేరింది. భారత్ వద్ద ప్రస్తుతానికి ఇంతటి అధునాతన యుద్ధ విమానాలు లేవు. జే-35 యుద్ధ విమానాలు అమెరికా వద్దనున్న అత్యంత ఖరీదైన ఎఫ్-35తో సమానమని చైనాకు చెందిన గ్లోబల్ టైమ్స్ వార్తా సంస్థ తెలిపింది. రెండు ఇంజిన్లు, ఒకే సీటు ఉండే జే-35లో అత్యంత అధునాతన వ్యవస్థను అమర్చినట్టు పేర్కొంది. ఇంతవరకు ఏ యుద్ధంలోనూ ఈ విమానాన్ని వినియోగించనందున దీని సామర్థ్యంపై ఎటువంటి వివరాలు అందుబాటులో లేవు. ఈ విమానాల కొనుగోలుతో పాక్ గగనతల యుద్ధతంత్రంలో భారత్‌పై పైచేయిగా ఉండగలదని నిపుణులు పేర్కొంటున్నారు.

## సిద్దిపేటలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తనిఖీలు

- నలుగురు నకిలీ వైద్యుల గుర్తింపు
- నకిలీ వైద్యులపై త్వరలో పోలీసు స్టేషన్‌లలో ఫిర్యాదు
- తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మెన్ డాక్టర్ శ్రీనివాస్,
- సిద్దిపేట ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ చందర్




సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,(జూన్ 21)

సిద్దిపేటలో నకిలీ వైద్యులుగా చలామణి అవుతూ అర్హతకు మించి ప్రజలకు వైద్యం అందిస్తున్న నలుగురు వైద్యులను తమ తనిఖీల్లో గుర్తించడం జరిగిందని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మెన్ డాక్టర్ జి శ్రీనివాస్, సిద్దిపేట ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ చందర్ తెలిపారు. సిద్దిపేటలోని పలు ప్రైవేటు ఆసుపత్రులు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సంధర్బంగా సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిద్దిపేట ఐఎంఏ వైద్యుడు డాక్టర్ చందర్, జనరల్ సెక్రటరీ డాక్టర్ గణేష్‌వెనిశెట్టి, ట్రెజరర్ డాక్టర్ ప్రణీత్, డాక్టర్ శ్రీనివాస్‌లతో కలిసి వైస్ చైర్మెన్ డా.శ్రీనివాస్ మాట్లాడుతూ.. సిద్దిపేట పట్టణంలో 20 ఆసుపత్రులలో తనిఖీలు నిర్వహించామన్నారు. పట్టణంలోని ప్రసాద్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, భార్గవి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, సాత్విక ఫస్ట్ ఎయిడ్ సెంటర్, రాజరాజేశ్వరి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఈ నాలుగు ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో అర్హతకు మించి వైద్యం అందిస్తున్నారన్నారు. గతంలో కాంపౌండర్స్‌గా పనిచేసి డాక్టర్లుగా అవతారం ఎత్తి అధిక మోతాదులో యాంటీ బాటిక్ మందులు, స్టెరాయిడ్స్ ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. త్వరలో వీరిపై పోలీసు స్టేషన్‌లలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయం నుంచి అనుమతులు తీసుకున్న ఆసుపత్రులలో అర్హత కలిగిన వైద్యులు మాత్రమే ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. సమావేశంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ చందర్, జనరల్ సెక్రటరీ డాక్టర్ గణేష్ వెనిశెట్టి, ట్రెజరర్ డాక్టర్ ప్రణీత్, డాక్టర్ సముద్రాల శ్రీనివాస్, డాక్టర్ సతీష్, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విస్తృతంగా స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.

- మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు.
- ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి శుక్రవారం సాయంత్రం 06 గంటల నుండి 08 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.
- మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే కేసులు తప్పవు.
- డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిపార్సు.
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, జూన్ 20



రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ప్రమాదాల నివారణే లక్ష్యంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈరోజు సాయంత్రం నుండి విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుదన్నారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి శుక్రవారం రోజున డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు,వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆయొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు,ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లదండ్రులకు బాధ్యత వహించాలనీ హెచ్చరించారు. వాహన దారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు. తాగి వాహనాలు నడప వద్దని తద్వారా జరిగే ప్రమాదాలను కుటుంబ ఆర్థిక పరిస్థితులు చితికి పోయే అంశాలపై పోలీస్ శాఖ వారు కౌన్సిలింగ్ ద్వారా వివరించడం జరుగు తుంది. పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ కోర్టులో హాజరు చేయడం జరుగుతుంది. మద్యం సేవించి మొదటిసారి పట్టుబడిన రెండవసారి పట్టుబడిన వారు సేవించిన మద్యం మోతాదులను బట్టి తప్పనిసరిగా శిక్షలు విధించబడతాయి. ట్రాఫిక్ నియంత్రణపైన,మద్యం తాగి వాహనాలు నడపేవారిపైన కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారికి నిరంతరం కౌన్సిలింగ్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు.



## మహిళలకు, చిన్నారులకు అండగా భరోసా కేంద్రాలు

- బాధితులకు తక్షణమే సూచనలు, సలహాలు , సహాయం అందించాలి.
- భరోసా సెంటర్ కల్పిస్తున్న సేవలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.
- 'భరోసా' కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, జూన్ 20

లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ,పరిహారం ఇప్పించేవరకూ "భరోసా సెంటర్" అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ అన్నారు.సిరిసిల్ల పట్టణ పరిధిలోని శ్రీనగర్ కాలనిలో ఉన్న భరోసా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శుక్రవారం రోజున సందర్శించి లైంగిక,భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్లో కల్పించే న్యాయ సలహాలు,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు, మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, న్యాయాధికారి,పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే ఎవరి పరిధిలో వారు పనిచేస్తూ సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. లైంగిక దాడులకు గురైనా బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు అందించాలని అధికారులను,సిబ్బందిని ఆదేశించారు. భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు. ఎస్పీ వెంట డిసిర్బీ సి.ఐ నాగేశ్వరరావు, భరోసా కేంద్రం సిబ్బంది ఉన్నారు.



## బీజేపీ ఖానాపురం,చెన్నారావుపేట, దుగ్గొండి, మండలల వికసిత్ భారత్ మండల సంకల్ప సభలు:

నర్సంపేట జూన్ 20 (ప్రజా తీర్పు)

జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడి దేశ ప్రధాని నరేంద్ర మోడీ11సంవత్సరాల సేవా - సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణయాలను ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసేలా ఖానాపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రాధారపు అశోక్, దుగ్గొండి మండల అధ్యక్షులు,రాజేందర్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు, దామరుప్పుల శేఖర్,అధ్యక్షతన నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి,నర్సంపేట నియోజకవర్గ నాయకులు డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోడీ,అధికారం చేపట్టి11సంవత్సరాలు వికసిత్ భారత్ అమృతకాలం సేవా - పరిపాలన,సుపరిపాలన సందర్భంగా దేశ ప్రధాని తీసుకున్నటువంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలను మరియు పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా రచ్చబండ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు విస్తృత ప్రచారం చేస్తూ, అదేవిధంగా రాబోయే స్థానిక ఎలక్షన్లకు సిద్ధంగా ఉండాలి ప్రతి బూత్ అధ్యక్షులు ఒక సైనికుడి గా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మోడీ ప్రభుత్వం డిజిటల్ ట్రాన్సాక్షన్ లో 100 శాతం అధిగమించి.భారత ప్రభుత్వం 40శాతం సంకల్పం సాధించిందని చెప్పారు.మోడీ ప్రభుత్వం 80 శాతం ప్రజలకు ప్రతి వ్యక్తికి 5 కేజీల బియ్యం చొప్పున ఆహార భద్రత కార్డు కలిగిన ప్రజలందరికీ ఉచితంగా అందిస్తుందన్నారు. 370 ఆర్టికల్ భారతదేశంలో అంతర్భాగం అని దీనిని ఎవరు విడదీయరన్నారు.అయోధ్య రామ మందిరం పూర్తి చేయడంలో ప్రధానమంత్రి మోడీ కృషి అమోఘం అన్నారు.ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదాన్ని నలిపివేశారని ఇది మోడీ ప్రభుత్వం ఘనత అన్నారు.2014 నుండి 2024 వరకు రైతులకు బిజెపి ప్రభుత్వం చేపట్టి న ఎంఎస్పి ద్వారా రైతులు రెట్టింపు ఆదాయం పొందారని పేర్కొన్నారు.పిఎం కిసాన్ ద్వారా దేశంలో 12 కోట్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీను,మహబూబాబాద్ పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ రంజిత్, సీనియర్ నాయకులు మల్లయ్య, శంకర్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు వరంగల్ జిల్లా నాయకులు కోమల్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు బూత్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆషాడమాస బోనాల పండుగకు నిధులు కేటాయించాలని మంత్రి కొండా సురేఖని కోరిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్) :-

మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ని తెలంగాణ రాష్ట్ర సచివాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ నాలుగో అంతస్తులో మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్గిరి నియోజకవర్గనికి ఆషాడమాస బోనాల పండుగకు అధిక నిధులు కేటాయించాలని, నూతన దేవాలయాలకు కూడా నిధులు కేటాయించాలని, నియోజకవర్గంలోని పెద్ద దేవాలయాలకు భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనే దేవాలయాల్లో రంగము పోతురాజుల వీరంగం చేసే దేవాలయాలకు అధిక నిధులు ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు కృషి చేయాలని మంత్రివర్యులకు వినతిపత్రం అందజేశారు. అందుకుగాను మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్ పాల్గొన్నారు.



## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు నోటీసులిచ్చేందుకు సిద్ధమైన సిట్

- కేంద్ర మంత్రికి ఫోన్ చేసిన సిట్ అధికారులు
- మంత్రి ఫోన్ ట్యాప్ అయ్యిందని వెల్లడించిన అధికారులు

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 20)

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తొలుత తెరపైకి తీసుకొచ్చిన నేత కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు నోటీసులు ఇచ్చేందుకు సిట్ అధికారులు సిద్ధమయ్యారు. మీ ఫోన్ ట్యాప్ అయిందని, విచారణకు సమయం ఇవ్వాలని కేంద్రమంత్రిని సిట్ అధికారులు ఫోన్లో కోరినట్టు తెలిసింది. కేసీఆర్ పాలనలో ఫోన్లను ట్యాప్ చేస్తున్నారంటూ పలుమార్లు బండి సంజయ్ ఆరోపించిన విషయం తెలిసిందే. కుటుంబ సభ్యుల, వ్యక్తిగత సిబ్బంది, ప్రదాన అనుచరుల ఫోన్లను ట్యాప్ చేశారని పేర్కొన్న సంజయ్. కేసీఆర్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి హెూదాలోసంజయ్ అనేక ఉద్యమాలు, ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ కార్యక్రమాలను భగ్నం చేసేందుకు బండి సంజయ్ తోపాటు కుటుంబ సభ్యుల, వ్యక్తిగత సిబ్బంది ఫోన్లను గత ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సమాచారం తెలుసుకుని అర్ధరాత్రి తన నివాసంపై దాడి చేసి టెన్త్ పేపర్ లీక్ పేరుతో అరెస్ట్ చేసిన పోలీసులు . అలాగే కరీంనగర్ ఎంపీ ఆఫీసులో 317 జీవో సవరణ దీక్ష జరగకుండా నిలువరించేందుకు శతవిధాలా ప్రయత్నించి పోలీస్ లు భంగపడ్డారు.రాజకీయంగా ఎదుర్కోలేక ఫోన్ ట్యాప్ తో తనను దెబ్బతీసేందుకు కేసీఆర్ కుట్ర చేస్తున్నారని పలుమార్లు సభల్లో, మీడియా వేదికల ద్వారా బండి సంజయ్ ఆరోపించిన విషయం విధితమే.భార్యాభర్తల సంభాషణలను కూడా ట్యాప్ చేసి గత ప్రభుత్వం నీచానికి ఒడిగట్టిందని బండి సంజయ్ ఆరోపించారు.

## ప్రవీణ్ రావుకు ఫోన్ చేసిన సిట్ పోలీసులు

- నోటీసులు పంపిస్తాం వచ్చి వివరణ ఇవ్వాలని సమాచారమిచ్చిన జూబ్లిహిల్స్ పోలీసులు

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జోన్ 20)



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అనేక మంది రాజకీయ నేతల ఫోన్లను ట్యాప్ చేశారనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేస్తున్న బండి సంజయ్ లక్ష్యంగా 100కు పైగా కేసులు నమోదు చేసిన విషయం విదితమే. తనను రాజకీయంగా ఎదుర్కోవడం చేతగాని బీఆర్ఎస్ ప్రభుత్వం చట్టవిరుద్ధంగా తన ఫోన్ తోపాటు తన కుటుంబ సభ్యుల, సిబ్బంది ఫోన్లను కూడా ట్యాప్ చేశారంటూ బండి సంజయ్ గతంలో పలుమార్లు కేసీఆర్ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలు నిజమని తేలింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఫోన్ ట్యాపింగ్ పై విచారణ చేస్తున్న సిట్ బృందం బండి సంజయ్ ఫోన్ ను కూడా ట్యాప్ చేసినట్లు గతంలోనే నిర్ధారించింది. తాజాగా ఆయన వ్యక్తిగత సిబ్బంది, సన్నిహితుల ఫోన్లను సైతం ట్యాప్ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. శుక్రవారం సిట్ పోలీసులు బండి సంజయ్ ప్రధాన అనుచరుడు, బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ రావు ఫోన్ ట్యాపింగ్ అయినట్లు నిర్ధారించారు. ప్రవీణ్ రావుకు ఫోన్ చేసి "మీరేం చేస్తుంటారు? గతంలో మీ ఫోన్ ట్యాప్ చేశారు. మీకు నోటీసులు పంపిస్తాం. విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. అందుబాటులో ఉండండి" అని పేర్కొన్నారు. బోయినపల్లి ప్రవీణ్ రావు తొలి నుండి బండి సంజయ్ వెన్నంటి ఉన్నారు. బండి సంజయ్ 3సార్లు ఎమ్మెల్యేగా, 2సార్లు ఎంపీగా, కార్పొరేటర్ గా పోటీ చేసిన సమయంలో సంజయ్ రాజకియ వ్యవహారాలను చూసేవారు. గత కొన్నేళ్లుగా బండి సంజయ్ వ్యక్తిగత సహాయకుడిగా, బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజవర్గ కన్వీనర్ గా కొనసాగుతున్నారు. నియోజకవర్గ పర్యటనలు, వివిధ కార్యక్రమాల అమలు బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు. బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న సమయంలో కేసీఆర్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రస్థాయిలో ఎండగట్టడంతోపాటు ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో రాష్ట్రమంతా పాదయాత్ర చేస్తూ ప్రజలతో మమేకం అవుతున్న సమయంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యక్రమాల బాధ్యతలను ప్రవీణ్ రావు చూసేవారు. ముఖ్యంగా 317 జీవో, టెన్త్ హిందీ పేపర్ లీకేజీ, బైంసా అల్లర్లు, ఇండియా పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా కరీంనగర్ లో జరిగిన అల్లర్లు, మనువాదాన్ని అడ్డుపెట్టుకుని భరతమాతను కించపర్చిన వ్యవహారంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద పతాక స్థాయిలో జరిగిన ఆందోళనసహా అనేకమైన ముఖ్యమైన సంఘటనల్లో బోయినిపల్లి ప్రవీణ్ రావు బండి సంజయ్ వెన్నంటే ఉన్నారు. అనేక ప్రజా ఉద్యమాల కేసుల్లో సంజయ్ తోపాటు ప్రవీణ్ రావును కూడా నిందితుడిగా చేర్చారు. 317 జీవో విషయంలో కరీంనగర్ ఎంపీ కార్యాలయంవద్ద పెద్ద ఎత్తున బండి సంజయ్ చేసిన దీక్ష, టెన్త్ హిందీ పేపర్ లీకేజీ ఘటనలు దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. 317 జీవో దీక్షను అడ్డుకోవాలంటూ కేసీఆర్, కేటీఆర్ ల నుండి వస్తున్న ఒత్తిళ్లను తట్టుకోలేక పోలీసులు ఏకంగా ఎంపీ కార్యాలయాన్ని బద్దలు కొట్టి బీజేపీ కార్యకర్తలపై విచక్షణారహితంగా దాడులు చేసి బండి సంజయ్ ను అదుపులోకి తీసుకున్న ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అట్లాగే టెన్త్ పేపర్ లీకేజ్ పేరుతో అర్ధరాత్రి కరీంనగర్ పోలీసులు బండి సంజయ్ నివాసంలోకి చొరబడి ఆయనను ఎత్తుకుపోయి తెల్లవార్లు అనేక స్టేషన్లు తిప్పుతూ ఇబ్బంది పెట్టిన సంగతి తెలిసిందే. సంజయ్ పై కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నమోదైన దాదాపు అన్ని కేసుల్లోనూ బోయినిపల్లి ప్రవీణ్ రావును నిందితుడిగా ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బైంసా అల్లర్లు, హిందూ ఏక్తా యాత్ర, కరీంనగర్ లో ఇండియా గెలిస్తే నల్లజెండాలతో నిరసన తెలిపిన ఒక వర్గం నాయకులతో జరిగిన ఘర్షణ, శాతవాహన వర్సిటీ ఆందోళనలోనూ బండి సంజయ్ కు వెన్నంటి ఉంటూ బోయినిపల్లి ప్రవీణ్ రావు ముఖ్య పాత్ర పోషించారు. బండి సంజయ్ రాజకీయ కార్యక్రమాలతోపాటు, నియోజకవర్గ పర్యటనలు, సభలు, సమావేశాల ఖరారు వంటి అంశాలను ప్రవీణ్ రావు పర్యవేక్షిస్తుండటంతో ఆయన ఫోన్లను సైతం ట్యాప్ చేయడం ద్వారా బండి సంజయ్ చేపట్టబోయే కార్యక్రమాలను ముందే నిలువరించడంతోపాటు సంజయ్ ను రాజకీయంగా దెబ్బతీయవచ్చని కేసీఆర్ ప్రభుత్వం ప్లాన్ వేసి చట్టవిరుద్ధంగా పోలీసులను అడ్డుపెట్టుకుని ఫోన్ ట్యాపింగ్ చేసిందని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన సిట్ పోలీసులు విచారణ చేస్తుండటంతో ఈ విషయాలన్నీ వెలుగులోకి వస్తున్నాయి. అందులో భాగంగా బండి సంజయ్ ఫోన్ ట్యాప్ చేసినట్లు ఇప్పటికే నిర్ధారించిన పోలీసులు ఈరోజు రెండు దశాబ్దాలుగా సంజయ్ వెన్నంటి ఉంటూ బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ గా కొనసాగుతున్న ప్రవీణ్ రావుకు ఫోన్ చేశారు. 'మీ ఫోన్ ట్యాప్ చేశారు. విచారణకు సహకరించాలి. ఎప్పుడు రావాలనే అంశంపై నోటీసులు పంపిస్తామని పేర్కొన్నారు.

# గర్భిణీలకు యోగ ఒక వరం...

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్,జూన్ 20

మహిళా శిశు దివ్యాంగులు వయవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సంక్షేమ శాఖ తరపున రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా ఆదేశాలతో ఆడిటోరియంలో గర్భిణీ మహిళలకు బాలింతలకు అంగన్వాడీ టీచర్లకు యోగ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మహిళల ఆరోగ్యాన్ని మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా ఆర్య జనని అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసారు. దీనిలో భాగంగా ముఖ్యంగా మహిళలు గర్భిణీ సమయంలో బాలింత సమయంలో చేయవలసినటువంటి ప్రత్యేక ఆసనాలు ప్రత్యేక ధ్యానం ప్రత్యేక యోగా పద్ధతుల గురించి వివరించారు.. ఈ పద్ధతులను ఉపయోగించడం ద్వారా పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండడంతో పాటు సాధారణ ప్రసవాలు జరుగుతాయని జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం వివరించారు. అలాగే జిల్లా వైద్యాధికారి రజిత మాట్లాడుతూ యోగ పద్ధతులు నేర్చుకోవడం ద్వారా సాధారణ ప్రసవాలు జరుగుతాయనిచెప్పారు. మన దేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా, సిరిసిల్ల జిల్లా సి సెక్షన్ లలో అత్యధిక శాతంతో ముందున్నాయి. కాబట్టి యోగ నేర్చుకోవడం ఆసనాలు ధ్యానం ద్వారా మనం సాధారణ ప్రసవాలకు మళ్ళించవచ్చని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో రామకృష్ణ మఠం నుండి డాక్టర్ అంజలి, దీప్తి చాలా సాధారణ పద్ధతులతో ఏ విధంగా యోగాను పూర్తి చేయవచ్చు ధ్యానం గురించి కూడా వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చాలా క్షుణ్ణంగా అర్థమయ్యేలాగా ఒక్కో మెట్టు గురించి వివరించడం



జరిగింది. పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలు గురించి వివరించారు. మంచి సంకీర్తన వినడం మంచి చిత్రాలు చూడడం ఆహ్లాదకర వాతావరణము ప్రశాంత వాతావరణము సమయానికి ఆహారం తీసుకోవడం కనీసం 8 గంటల నిద్ర ఇలాంటివి కూడా తప్పనిసరిగా పాటించాలని సూచించారు.. అలాగే ఈ కార్యక్రమానికి డాక్టర్ సురేంద్రబాబు పీడియాట్రిషన్ అతిథిగా హాజరై పిల్లల ఆరోగ్యానికి మంచి చేస్తాయని యోగా ధ్యానం పద్ధతులు వాడుకుని ఏకాగ్రతను జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చని తెలిపారు. అలాగే ఆరోగ్యమే మహాభాగ్యం అని సదస్సుకు హాజరైన అందరు సిబ్బందికి తెలియజేశారు... ఈ కార్యక్రమంలో సిడిపివోలు సౌందర్య ఉమారాణి జిల్లా మిషన్ కోఆర్డినేటర్ రోజా సూపర్వైజర్లు పోషణ అభియాన్ కోఆర్డినేటర్ బాలకిషన్ ఇన్చార్జ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ , చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ పరమేశ్వర్, సఖి కో ఆర్డినేటర్ మమత, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్ల లో పద్మశాలి భవన్ నిర్మాణం పూర్తి



- హైదారాబాద్ లోని చేనేత భవన్ లో ప్రత్యేక సమావేశం
- సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్య, కేకే మహేందర్ రెడ్డి, సిరిసిల్ల పద్మశాలి సంఘం నాయకులు

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్,జూన్ 20

త్వరలోనే సిరిసిల్ల పట్టణంలో పద్మశాలి భవన్, మార్కండేయ ఆలయా నిర్మాణం పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి ఆది శ్రీనివాస్ తెలిపారు.. శుక్రవారం హైదరాబాద్ నాంపల్లి లోని చేనేత భవన్ లో పద్మశాలి భవన్ నిర్మాణం పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, సిరిసిల్ల పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.. ప్రభుత్వ విప్ మాట్లాడారు సిరిసిల్ల పట్టణంలో మధ్యలో ఆగిపోయిన పద్మశాలీల కుల భవనము, మార్కండేయ స్వామి ఆలయం నిర్మాణాలు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు..బీసీ సంక్షేమ శాఖ ద్వారా 5 కోట్ల నిధుల విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడడం జరిగిందన్నారు..టెస్కో నుంచి కూడా ఆర్థిక సహాయం అందజేయవలసిందిగా కోరడం జరిగింది అని తెలిపారు.. ప్రస్తుతం పిల్లర్లు పోసిన భవనాన్ని స్లాబ్ వరకు తీసుకువచ్చి, మరో 3 కోట్ల 40 లక్షలతో కళ్యాణ మండపం నిర్మాణం పూర్తిచేసుకుని, అందులో పద్మావతి అమ్మవారి దేవాలయాన్ని నిర్మాణం చేసుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.. మరో 2 కోట్లతో మార్కండేయ ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని మొత్తం 11 కోట్లతో అన్ని నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.. చేనేతలకు ప్రభుత్వ పక్షాన పెండింగ్ లో ఉన్న బిల్లులన్నీ ఇప్పించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పవర్లూమ్ కార్మికులకు పని కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళా తల్లులకు ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తున్నట్లు తెలిపారు.. గతంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ అంత్యోదయ కార్డులను అందజేసినట్లు గుర్తు చేసుకున్నారు.. భవిష్యత్తులో చేనేత, పవర్లూమ్ కార్మికులకు సంబంధించి ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజా ప్రభుత్వం చూసుకుంటుందని తెలిపారు.. ప్రభుత్వ మిచ్చిన ఆర్డర్లను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం మీరు చెప్పింది వింటునట్లు తెలిపారు.. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు రుణమాఫీ చేసిందని అన్నారు.. నేతన్నల ఎన్నో ఏళ్ల కల 50 కోట్లతో యారన్ డిపో ఏర్పాటు చేసినట్లు తెలిపారు..పేదలకు ఉపయోగపడే ప్రతి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,బీసీ వేల్ఫర్ అధికారులు బల మాయదేవి, సిరిసిల్ల పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కీలక రంగాలు కుదేలు.. గడిచిన 9 నెలల్లో ఇదే కనిష్ఠం

దేశంలోని కీలక రంగాలు కుదేలయ్యాయి. గత నెలలో గడిచిన 9 నెలల్లోనే కనిష్ఠానికి వృద్ధిరేటు పడిపోయింది. ఈ ఏడాది మే నెలలో కేవలం 0.7 శాతంగానే ఉన్నట్టు శుక్రవారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన అధికారిక గణాంకాల్లో తేలింది. గత ఏడాది ఆగస్టులో మైనస్ 1.5 శాతంగా ప్రధాన మౌలిక రంగాల వృద్ధిరేటు నమోదవగా, ఆ తర్వాత ఇప్పుడే అంత దారుణంగా కీలక పరిశ్రమల పనితీరు కనిపించింది. ఇక నిరుడు మే నెలలో 6.9 శాతంగా కీలక రంగాల ఉత్పత్తిలో వృద్ధిరేటు ఉండగా.. ఈ ఏడాది ఏప్రిల్‌లో 1 శాతంగా ఉన్నది. అంతకుముందు ఫిబ్రవరి, మార్చి నెలల్లో వరుసగా 3.4 శాతం, 4.5 శాతంగా గణాంకాలు నమోదయ్యాయి. ఎనిమిది కీలక రంగాల్లో నాలుగింటి పరిస్థితి అధ్వానంగా ఉన్నది. ముడి చమురు, సహజ వాయువు, ఎరువులు, విద్యుత్తు రంగాల్లో ఉత్పాదకత నిరాశపర్చింది. దీంతో సిమెంట్, ఉక్కు, బొగ్గు, రిఫైనరీ రంగాల్లో ఉత్పాదకత పెరిగినా ఓవరాల్‌గా కోర్ ఇండస్ట్రీ ఇండెక్స్ నిలబడలేకపోయింది. దేశీయ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ)లో ఈ ఎనిమిది రంగాల వాటానే 40.27 శాతంగా ఉంటున్నది. ఈ నేపథ్యంలో దేశ జీడీపీ నేలచూపులు చూస్తున్న ప్రస్తుత తరుణంలో కీలక రంగాల పనితీరు అంతంతమాత్రంగానే ఉంటుండటం.. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) ఆర్థిక వృద్ధిరేటుపైనా అనుమానాలను రేకెత్తిస్తున్నది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల్లో (ఏప్రిల్-మే) కీలక రంగాల వృద్ధిరేటు 0.8 శాతంగా ఉన్నది. గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-మే నెలల్లో 6.9 శాతంగా నమోదైంది. కీలక రంగాల ఉత్పాదక సూచీ గత నెలలో తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఐఐపీ గణాంకాలూ ఈసారి నిరాశాజనకంగానే ఉంటాయని దేశీయ ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేస్తున్నది. ఈ క్రమంలోనే మే నెలలో ఐఐపీ గణాంకాలు 1.5 శాతం నుంచి 2.5 శాతంగా ఉండొచ్చని పేర్కొన్నది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఐఐపీ 2.7 శాతంగా నమోదైంది. మార్చితో పోల్చితే 1.2 శాతం తగ్గింది. నాడు 3.9 శాతంగా ఉన్నది.

# రైతన్నలకు మద్దతుగా రాష్ట్ర సర్కార్

- సాగుకు సన్నద్ధం.. ప్రభుత్వ సాయం
- ఖరీఫ్ పంటలకు ఆర్థిక భరోసా
- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు
- ఇప్పటిదాకా 1,17,858 మంది అన్నదాతలకు రూ.120 కోట్ల లబ్ది

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, జూన్ - 20

అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తూ ముందుకు సాగుతున్నది. ఇప్పటికే రుణమాఫీ చేయగా.. సన్నాలకు బోనస్ అందిస్తున్నది. అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరిస్తున్నది. ఖరీఫ్ పంటల సాగుకు రైతులు సిద్ధమవుతుండగా.. రాష్ట్ర సర్కార్ ఆర్థికంగా భరోసాగా నిలుస్తున్నది.

### అన్నదాతలకు అండగా..

ప్రజా ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తూ పలు పథకాలు అమలు చేస్తున్నది. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో 1,87,660 ఎకరాల్లో వరి, 51,460 ఎకరాల్లో పత్తి, 1,600 ఎకరాల్లో మొక్క జొన్న, 1,155 ఎకరాల్లో కందులు తదితర పంటలు కలిపి 2,48,273 ఎకరాల్లో ఆయా పంటలు సాగు చేసేందుకు సమాయాత్తమవుతున్నారు. ఖరీఫ్ పంటలు సాగు ఆర్థిక అవసరాలు తీర్చేందుకు రైతు భరోసా కింద అన్నదాతల బ్యాంక్ ఖాతాల్లో ఆర్థిక సహాయం జమ చేస్తున్నది ప్రజా ప్రభుత్వం. జిల్లాలోని మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నది. నకిలీ విత్తనాల నివారణకు దాడులు చేయిస్తున్నది. 6,645 మెట్రిక్ టన్నుల యూరియాను.. అలాగే విత్తనాలు అందుబాటులో పెట్టింది.

### రైతు భరోసా పడింది.. రుణమాఫీ అయింది..



నాకు రెండు ఎకరాల 17 గుంటల భూమి ఉన్నది. ఖరీఫ్ సాగు కోసం పనులు చేసుకుంటున్న. రాష్ట్ర ప్రభుత్వం నా బ్యాంక్ ఖాతాలో రూ. 14,550 వేలు జమ చేసింది. అలాగే నాకు ఇటీవల రూ. ఒక లక్ష 50 వేల రుణమాఫీ అయింది. నాకు ఆర్థికంగా మద్దతుగా నిలిచిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు.

**– షేరి స్వామి, హన్మాజీపేట, వేములవాడ రూరల్ మండలం**

### ఎరువులు.. విత్తనాలకు వాడుతాము..



నాకు ఒక ఎకరం 22 గుంటల భూమి ఉంది. ప్రజా ప్రభుత్వం నా బ్యాంక్ ఖాతాలో రూ. 9300 జమ చేసింది. ఇప్పుడు పంటలకు అవసరమైన ఎరువులు, వితనాల కోసం వీటిని వాడుతాము. ఈ సీజన్ లో ఉపయోగపడేలా డబ్బులు వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు.

**– నాగండ్ల సుజాత, నిమ్మపల్లి, కోనరావుపేట మండలం.**

### రైతులకు రూ. 370 కోట్ల రుణమాఫీ..

సాగులో నూతన పద్ధతులు, ఆధునిక యంత్రాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు ముగింట్లో శాస్రవేత్తల పేరిట కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇప్పటికే 46,535 మంది రైతులకు 370 కోట్ల 86 లక్షల రుణ మాఫీ చేసింది.

### ముందస్తుగానే కొనుగోళ్లు పూర్తి..

రైతుల ఆరుగాలం కష్టం ప్రకృతి వైపరిత్యాలతో దెబ్బతిని నష్టపోవద్దనే ఉద్దేశంతో జిల్లాలో ముందస్తుగానే 244 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. దాదాపు 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం 44,767 మంది రైతుల నుంచి రూ.624 కోట్ల విలువైనది సేకరించారు.

### ఎలాంటి పరిమితులు విధించకుండా..

జిల్లాలోని 13 మండలాల్లోని 1,17,858 మంది రైతులకు 119,46,81,630 రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. పాత రైతులతో పాటు కొత్త రైతులకు కూడా రైతు భరోసా ను ఎలాంటి పరిమితులు విధించకుండా అందించాలని ప్రభుత్వం నిర్మించినట్లు స్పష్టం చేశారు.




# శతక ధమాకాసెంచరీలతో రెచ్చిపోయిన గిల్, జైస్వాల్

భారత టెస్టు జట్టు కొత్త సారథి శుభ్‌మన్ గిల్ (175 బంతుల్లో 127 నాటౌట్, 16 ఫోర్లు, 1 సిక్స్), యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (159 బంతుల్లో 101, 16 ఫోర్లు, 1 సిక్స్) శతక్కొట్టడంతో హెడింగ్లీలో ఇంగ్లండ్‌తో మొదలైన తొలి టెస్టులో భారత్ మొదటి రోజే భారీ స్కోరు చేసింది. లీడ్స్ వేదికగా శుక్రవారం మొదలైన టెస్టులో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేస్తున్న భారత్.. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 85 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 359 పరుగులు చేసి పటిష్ట స్థితిలో నిలిచింది. గిల్, జైస్వాల్ శతకాలకు తోడు రిషభ్ పంత్ (102 బంతుల్లో 65, 6 ఫోర్లు, 2 సిక్సర్లు), కేఎల్ రాహుల్ (78 బంతుల్లో 42, 8 ఫోర్లు) రాణించడంతో తొలి రోజు మూడు సెషన్లలో భారత్ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. రెండో రోజూ ఇదే ఆటను కొనసాగిస్తే మ్యాచ్‌పై గిల్ సేనకు పట్టుచిక్కినట్టే! ఇక బౌలింగ్‌లో అనుభవలేమితో ఇంగ్లండ్ పేసర్లు తొలిరోజు పూర్తిగా తేలిపోయారు. స్టోక్స్ (2/43) మినహా మిగిలిన పేసర్లు ఏమాత్రం ప్రభావం చూపలేకపోయారు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌కు తాము ఎంత తప్పు చేశామో తెలియడానికి పెద్దగా సమయం పట్టలేదు. అండర్సన్, స్టువర్ట్ బ్రాడ్ లేని లోటు ఆ జట్టులో.. స్పష్టంగా కనబడింది. సీనియర్ పేసర్ క్రిస్ వోక్స్‌తో పాటు బ్రైడన్ కార్స్, జోష్ టంగ్ తేలిపోవడంతో భారత ఓపెనర్లు స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసి అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. బౌండరీతో పరుగుల వేటను ఆరంభించిన జైస్వాల్, రాహుల్ ఇంగ్లిష్ పేసర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. పూర్తిగా ఆఫ్‌సైడ్ ఆటతో అలరించిన ఈ ద్వయం 16 బౌండరీలు కొడితే.. అందులో అన్నీ ఆఫ్‌సైడ్‌లో ఆడినవే కావడం విశేషం. స్టోక్స్ బౌలింగ్‌లో రాహుల్.. బ్యాక్ టు బ్యాక్ బౌండరీలతో అలరించాడు. కానీ సాఫీగా సాగుతున్న భారత ఇన్నింగ్స్‌లో లంచ్‌కు ముందు డబుల్ షాక్ తాకింది. కార్స్ వేసిన 25వ ఓవర్లో రాహుల్.. ఆఫ్ స్టంప్‌కు ఆవలగా వెళ్తున్న బంతిని వెంటాడి ఫస్ట్ స్లిప్స్‌లో జో రూట్ చేతికి చిక్కాడు. ఆ తర్వాతి ఓవర్‌లో స్టోక్స్ వేసిన పక్కా ప్రణాళికతో సాయి సుదర్శన్ అరంగేట్ర టెస్టు అతడికి నిరాశను మిగిల్చింది. 92/2తో భోజన విరామానికి వెళ్లొచ్చిన భారత్.. ఆ తర్వాత జోరు పెంచింది. కెప్టెన్ గిల్ ఆరంభంలో వన్డే తరహా ఆట ఆడాడు. వోక్స్ బౌలింగ్‌లో మూడు బౌండరీలు రాబట్టాడు. 96 బంతుల్లో జైస్వాల్ ఫిఫ్టీ పూర్తయింది. గిల్ అండతో జైస్వాల్ కూడా దూకుడు పెంచాడు. వోక్స్ 38వ ఓవర్లో 3 ఫోర్లు బాదిన అతడు.. టంగ్ ఓవర్లో డీప్ పాయింట్ మీదుగా సిక్సర్ బాదాడు. గిల్ కూడా టంగ్ ఓవర్లో బౌండరీతో 55 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తిచేశాడు.

# ఏ" దిక్కు"లేనివారికి "దిక్సూచిలా"సహకరించడమే "జీవితలక్ష్యం"

## సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతున్న "సబ్బని"?

**ప్రజాతీర్పు ప్రతినిధి, హుజురాబాద్ జూన్ 20**

పదవులలో ఉన్నప్పటికీ... లేనప్పటికీ... ఆకలిగా ఉన్నవారికి గుప్పెడు అన్నం పెట్టడం.. ఆపదలో ఉన్న వారికి సాయం అందించడం... బాధలో ఉన్న వారికి ఓదార్పును ఇవ్వడం... ఏ దిక్కుమొక్కు లేనివారికి దిక్సూచిలా అండదండలు అందించడం తన జీవిత లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్న"సబ్బని వెంకట్"అనే ఓ యువ నేత గత రెండు మూడు సంవత్సరాల నుండి వార్తలలో ప్రధాన ఆకర్షణగా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన వెంకట్ ఆర్థికంగా లేకపోయినప్పటికీ... రాజకీయ కుటుంబ నేపథ్యం అంతకన్నా లేకపోయినప్పటికీ స్వయంకృషితో ఒక స్థాయికి ఎదిగిన తర్వాత "సాఫ్ట్ వేర్"రంగంపై గట్టి పట్టు సాధించి మంచి ఉద్యోగంలో స్థిరపడినప్పటికీ ఆయన మనసు మాత్రం పరిపరి విధాలుగా ఇతర మార్గాల వైపు పయనించాలంటూ ఒత్తిడి తెస్తుండడంతో ఉద్యోగం చేస్తూనే... ఇకపై సామాజిక సేవా కార్యక్రమాలను చేతనైనంత మేరకు చేయాలనే నిర్ణయానికి వచ్చి కొంతకాలంగా ఆ పనిలో నిమగ్నమై సబ్బని వెంకట్ ముందుకు సాగుతున్న విషయం అందరికీ తెలిసిందే. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం పరిధిలోని సిరిసపల్లి గ్రామానికి చెందిన వెంకట్ తండ్రి ఉద్యోగం కారణంగా భూపాలపల్లి "కోల్ బెల్ట్"ఏరియాలో విద్యనభ్యసించడంతోపాటు సమాజ స్థితిగతుల గురించి ఆ ఏరియాలోని ఆకలింపు చేసుకున్నారు. అనంతరం హైదరాబాదులో ఉన్నత విద్యను అభ్యసించిన తర్వాత "సాఫ్ట్ వేర్"రంగాల్లో వెంకట్ అడుగు పెట్టారు. ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకోవడమే జీవిత లక్ష్యం కాదని గ్రహించి... గత రెండు మూడు సంవత్సరాలుగా ఎంతోమంది అర్హులైన నిరుద్యోగులకు సాఫ్ట్ వేర్ రంగంలో పనిచేసే అవకాశాలను కల్పించారు. నేటికీ తన సొంత జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగులకు సందర్భం వచ్చినప్పుడు ఉపాధి కల్పించడం కోసం ఆయన ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. మరోవైపు గత రెండు సంవత్సరాలుగా అనేక రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం... ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రులలో ఉన్న రోగులకు తన టీం ద్వారా వేగంగా రక్తాన్ని అందించే కార్యక్రమం నేటికీ అప్రతిహతంగా కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. హుజురాబాద్ నియోజకవర్గంలో పేద వర్గాలకు చెందిన ఎవరైనా చనిపోతే ఆర్థికంగా ఆదుకోవడం... ఇతరత్రా సహకారాలు అందించడం ఆయన అలవాటుగా పెట్టుకున్నారు. హుజురాబాద్ నడిబొడ్డున వ్యాపారుల దుకాణాలు ఆహుతి అయితే ప్రభుత్వం స్పందించక ముందే... ప్రతిపక్షాలు స్పందించక ముందే ఒక సామాజిక వేత్తగా సబ్బని వెంకట్ బాధితులను ఆర్థికంగా ఆదుకుంటానని అర్ధరాత్రి ప్రకటించడమే కాకుండా 48 గంటల్లో ప్రతి బాధ్యత కుటుంబానికి 5000 రూపాయల నగదును స్వయంగా అందించడం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొద్ది నెలల క్రితం తీవ్ర చర్చకు దారి తీసింది. నియోజకవర్గంలో ల్యాండ్ బ్యాంక్ ఉన్నప్పటికీ నిరుద్యోగుల కోసం ఎలాంటి టెక్నికల్ కోర్సులను పాలకులు తీసుకురావడంలో విఫలమవుతున్నారని... శాశ్వతమైన అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేయించే విషయంలో ప్రభుత్వ పక్షం.. ప్రతిపక్షం విఫలమవుతున్నట్లు ఆయన



తలుచుగా చేసే ఆరోపణలు మేధావి వర్గాలలో... విద్యార్థి లోకంలో చర్చలకు దారి తీస్తోంది. జూన్ 21వ తేదీ సబ్బని వెంకట్ పుట్టినరోజు కావడంతో ఆయన అనుచరులు... అభిమానులు ప్రతి సంవత్సరం హుజురాబాద్ నియోజకవర్గం అంతట ఫ్లెక్సీలతో... హోర్డింగ్లతో ఘనంగా నిర్వహించేవారు. వెంకట్ సైతం ప్రతి పుట్టినరోజు లో తన స్వగ్రామంలో అభిమానుల కోలహాల మధ్య జరుపుకునేవారు. అయితే రేపు అనగా జూన్ 21వ తేదీ శనివారం రోజున వెంకట్ బర్త్డే ఉన్నప్పటికీ ఈ పర్యాయం ఆయన స్వగ్రామంలో గాని... నియోజకవర్గంలో గాని ఎలాంటి హడావుడి లేకపోవడం చర్చనీయాంశమైంది. ఇలాంటి అనేక సందేహాస్పదమైన అంశాలపై తన పుట్టినరోజు సందర్భంగా పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు "సబ్బని వెంకట్"ఇచ్చిన సమాధానాలు ఈ విధంగా ఉన్నాయి.

**నేటి పుట్టినరోజున హడావుడి లేకపోవడానికి కారణమేమిటి?**

పహల్గాం దాడి నేపథ్యంలో బర్త్ డే వేడుకలు జరుపుకోవాలని భావ్యం కాదు. గత సంవత్సరం కూడా హంగామాగా జరుపుకోలేదు. బర్త్ డే రోజు ఒకే చోట రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం కంటే... వాట్సాప్ ద్వారా ఒక గ్రూప్ ఏర్పాటు చేసి అత్యవసర రోజులకు రక్తాన్ని అందించే కార్యక్రమం చేస్తే బాగుంటుందని నిర్ణయించి ఆ దిశగా ముందుకు సాగుతున్నాం.

**చేస్తున్నసేవా కార్యక్రమాలు చూస్తే "రాజకీయరంగ ప్రవేశం" చేస్తారేమో అనిపిస్తుంది కదా?**

అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం అందజేసినను.. మరణించిన బాధ్యత కుటుంబాలకు సహాయం చేసినను.. రక్తదాన కార్యక్రమాలు కొనసాగిస్తున్నను... క్రీడా రంగానికి ఆర్థికంగా చేయూతనిస్తున్నను... ఏదో ఆశించి చేయడం లేదని వెంకట్ పేర్కొన్నారు. హుజురాబాద్ ప్రాంత బిడ్డగా గుర్తించి తన సహకారం కోరి వచ్చిన వారికి ఆదుకోవడం తన బాధ్యతని... సేవా కార్యక్రమాలకు.. తన రాజకీయ ఆరంగేట్రానికి ఎలాంటి సంబంధం లేదని... మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికలలో సైతం పోటీ చేయాలని భావించలేదని... తన దృష్టి హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పైననే కేంద్రీకరించాలని చాలా "క్లియర్ కట్" గా ఆయన స్పష్టం చేశారు. గ్రాడ్యుయేట్ ఎన్నికలంటే దాదాపు 40 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని అంశమని.. ఈ ప్రాంతాల నిరుద్యోగులకు సంబంధించిన సమస్యలు... ఉపాధి అవకాశాలు ఈ ఎన్నికతో ముడిపడి ఉంటాయని... వాస్తవంగా ఇది అతి పెద్ద బాధ్యత అయినందున అవకాశమొచ్చినప్పటికీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయలేదని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఆపదలో ఉన్న వారికి ఎల్ఓసి లు ఇప్పించడం మానవత్వంతో కూడుకున్న అంశమని... అంతమాత్రాన అసెంబ్లీలో అడుగు పెట్టాలనే తాపత్రయం ఉన్నదని ప్రచారం చేయడంలో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. ప్రజల ఓట్ల ద్వారా గెలుపొందిన వారు అందుబాటులో లేకపోతే అవసరాల కోసం ప్రజలు తనలాంటి వారి దగ్గరికి సహజమన్నారు.

**ప్రజా సమస్యల మీద తరచుగా మాట్లాడుతూ హుజురాబాద్ లో పెట్టబోయే డంపింగ్ యార్డ్ మీద ఎందుకు నోరు విప్పరు?**

ప్రజాభిష్టం మేరకు అధికారంలోకి వచ్చిన నేతలు ప్రజల సమస్యలను పరిష్కరించవలసి ఉంటుందని... సమస్య తీవ్రమైనది అయితే సీఎం దృష్టిదాక దానిని తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉంటుంది. కానీ డంపింగ్ యార్డ్ స్థాపన నిర్ణయం జరిగిపోయింది. వేరే ప్రాంత నేతలు తిరస్కరించిన దానిని హుజురాబాద్ లో నెలకొల్ప బోతున్నారు. దీనికి కారణం అక్కడ బలమైన నేతలు ఉండడం... మన ప్రాంతంలో లేకపోవడమే. హుజురాబాద్ ఎమ్మెల్యే డంపింగ్ యార్డ్ విషయంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తే పాల్గొంటా... నిరాహార దీక్షలు చేస్తామంటే అందుకు సిద్ధం.. ఈ విషయంలో నా మద్దతు నూటికి నూరు శాతం ఉంటుంది. వందలాది మంది తన అనుచరులు సైతం నిరాహార దీక్షలో పాల్గొంటారని వెంకట్ ప్రకటించారు. మొన్నటి ఏప్రిల్ నెలలో తలపెట్టిన ఉద్యోగమేల ఎమ్మెల్సీ కోడ్ కారణంగా రద్దయిందని... ఆర్థిక మాంద్యం... ఐటీ పరిశ్రమలలో స్తబ్దత వంటి కారణాలవల్ల జూన్ లో... కూడా ఉద్యోగమేళా నిర్వహించ లేకపోతు న్నామని.. కంపెనీలలో అనుకున్న సంఖ్యలో టెక్నికల్ రోల్స్ అందుబాటులో లేకపోవడం... అలాగే ఆదాయం తగ్గడం... వ్యాపారం రోజురోజుకు క్షమించడం వంటి పరిస్థితుల వల్ల కంపెనీలు కొత్తవారికి ఉపాధి అవకాశాలు ఇవ్వలేకపో తున్నాయని... అయిన ప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే ఉద్యోగమేళా నిర్వహించి తీరుతామని వెంకట్ హామీ ఇచ్చారు. ప్రస్తుతం తాను ఏ పార్టీలో లేకపో యినప్పటికీ... అందు పార్టీలలో తన మద్దతుదారులు ఉన్నారని... వాళ్లందరికీ ఏదో ఒక పార్టీ నుండి టికెట్లు వస్తాయని... గెలుపు అవకాశాలు కూడా వారికే ఉంటాయని... అలాంటి వారికి పార్టీలకు అతీతంగా వ్యక్తిగతంగా తాను మద్దతు తెలుపుతానని హుజురాబాద్ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సబ్బని వెంకట్ ఈ వ్యాఖ్యలు చేశారు. గెలుపొందిన విజేతలు భవిష్యత్తులో హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో తనతో పాటు భాగస్వాములు అవుతారని వెంకట్ ప్రకటించారు. ఇదిలా ఉండగా వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు మరో మూడున్నర సంవత్సరాల గడువు ఉండడంతో ఆ ఎన్నికలలో పోటీ చేయడం కోసం వెంకట్ తన సన్నిహితులతో తరచుగా చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గాల పునర్విభజన వచ్చే ఎన్నికల నాటికి జరుగుతుందా... జరిగితే పోటీ చేయడానికి అవకాశం ఉంటుందా... ఒకవేళ అవకాశం వస్తే ఏ పార్టీ నుండి పోటీ చేస్తే మంచిదనే విషయాలపై వెంకట్ శిబిరం మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా శనివారం జరిగే బర్త్డే కార్యక్రమాన్ని కేవలం తన బంధువులు... కుటుంబ సభ్యుల మధ్య హైదరాబాదు "కోకాపేట" లోని తన నివాసంలో జరుపుకోబోతున్నట్లు వెంకట్ బావమరిది రాజు తెలిపారు. కాగా హైదరాబాద్ లోని... "జెన్ ప్యాక్ట్"అనే మల్టీ నేషనల్ కంపెనీలో వైస్ ప్రెసిడెంట్ గా ప్రస్తుతం ఆయన కీలక పాత్ర పోషిస్తున్న విషయం అందరికీ తెలిసిందే.



# చిన్న హీరోలతో నటిస్తున్న స్టార్ హీరోయిన్లు.. అస్సలు కారణం ఇదేనట



మేం స్టార్ హీరోయిన్స్. మేం వెళ్ళి ఆ చిన్న హీరోలతో నటించడం ఏంటి? మా ఇమేజ్ లో సగం కూడా లేని హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఏంటి? ఇదిగో ఇలాంటి డైలాగ్స్ ఇప్పుడు ఇండస్ట్రీలో అస్సలు వినిపించడం లేదు. ఏం చెక్క స్టార్ హీరోయిన్లు వెళ్ళి చిన్న హీరోలతో జోడీ కడుతున్నారు. పైగా ఇదే ట్రెండ్ ఇప్పుడు. తాజాగా కీర్తి సురేష్ మరోసారి ఇదే చేస్తున్నారు. మహానటి ఏ ముహూర్తాన చేశారో గాని అప్పటినుంచి కీర్తి సురేష్ కు స్టార్ హీరోలతో ఆఫర్స్ పెద్దగా రావట్లేదు. మహేష్ తో సర్కార్ వారి పాట చేసిన నాని లాంటి మీడియం రేంజ్ హీరోలతో సరిపెట్టుకుంటున్నారు కీర్తి. తాజాగా మరో మెట్టు దిగి సుహాస్ తో జోడీ కడుతున్నారు ఈ బ్యూటీ. గతంలో భోళా శంకర్ లో సుశాంత్, పెద్దన్నలో అరవింద్ కృష్ణ, మిస్ ఇండియాలో నవీన్ చంద్ర తో కలిసి నటించారు ఈ బ్యూటీ. కథ నచ్చితే చిన్న హీరోలతో కూడా నటించడానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారు కీర్తి సురేష్. ఈ క్రమంలోనే సుహాస్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ఉప్పు కప్పురంబు అనే సినిమాలో నటిస్తున్నారు. ఇది ఓటీటీ కోసమే తెరకెక్కిస్తున్నారు. జులై నాలుగిన విడుదల కానుంది ఈ చిత్రం. మరోవైపు నెట్ ఫ్లిక్స్ కోసం అక్క అనే సిరీస్ కూడా చేస్తున్నారు కీర్తి సురేష్. కీర్తి మాత్రమే కాదు స్టార్ హీరోయిన్లు చాలామంది చిన్న హీరోలతో జోడీ కడుతున్నారు ఇప్పుడు. సమంత ఆ మధ్య శకుంతలంలో మలయాళ హీరో దేవ్ మోహన్ తో నటించారు. అదే హీరోతో రెయింబో చేస్తున్నారు రష్మిక. ఇక నవీన్ పొలిశెట్టి తో మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి లో నటించిన అనుష్క క్రిష్ తెరకెక్కిస్తున్న ఘాతి కోసం విక్రమ్ ప్రభు తో జోడీ కట్టారు. మొత్తానికి కథ నచ్చితే చిన్న హీరోలతో జోడీ కడుతున్నారు మన స్టార్ హీరోయిన్లు.

# బ్రేకప్ కహానీ..

తెలుగమ్మాయి అనన్య నాగళ్ల మంచి నటి మాత్రమే కాదు, మంచి మనసున్న అమ్మాయి కూడా. తన సంపాదనలో ఎంతో కొంత చారిటీలకే ఖర్చు చేస్తూవుంటుంది. మల్లేశం, వకీల్‌సాబ్, పొట్టేల్ చిత్రాల ద్వారా టాలీవుడ్‌లో తనకంటూ ఓ గుర్తింపును సాధించింది అనన్య నాగళ్ల. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన తొలిప్రేమ బ్రేకప్ విశేషాలను అనన్య నాగళ్ల పంచుకున్నది. 'కెరీర్‌లో పొగడ్తలు, తెగడ్తలు సహజం. అన్నింటినీ అలవాటు చేసుకున్నా. %కానీ వ్యక్తిగత జీవితంలో ప్రేమ విఫలమైనప్పుడు మాత్రం బాధ భరించలేకపోయా. నేను ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చిన కొంత కాలానికే నాకు బ్రేకప్ అయ్యింది. రెండేళ్ల పాటు మనసులో ముల్లులా ఆ బాధ గుచ్చుకుంటూనే ఉంది. అయితే.. వర్క్‌పై మాత్రం ఆ ప్రభావం పడనిచ్చేదాన్ని కాదు. రాత్రంతా ఏడ్చేదాన్ని. ఉదయాన్నే జిమ్‌కెళ్లిపోయేదాన్ని. షూటింగ్ టైమ్‌లో కారవాన్‌లో ఏడ్చేదాన్ని. షాట్ అవ్వగానే ఏం జరగనట్టు బయటకొచ్చేదాన్ని. ఈ విషయం ఇప్పటివరకూ ఇంట్లోవాళ్లకు కూడా తెలియదు. స్నేహితులకు మాత్రమే తెలుసు.' అంటూ చెప్పుకొచ్చింది అనన్య నాగళ్ల.





# సౌత్ సినిమాలపై విమర్శలు.. యాంకర్?కు దిమ్మతిరిగే కౌంటరిచ్చిన జెనీలియా..

హీరోయిన్ జెనీలియా.. సౌత్ సినీప్రియులకు ఇష్టమైన హీరోయిన్. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ భాషలలోనూ అనేక హిట్ చిత్రాల్లో నటించింది. అలాగే హిందీలోనూ ఎన్నో సూపర్ హిట్స్ చేసింది. బీటౌన్ హీరో రితేశ్ దేశ్ ముఖ్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న జెనీలియా.. ఆ తర్వాత పూర్తిగా సినిమాలకు దూరమైంది. ఇప్పుడిప్పుడే సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తుంది. తాజాగా ఆమె నటించిన సినిమా సితారే జమీన్ పర్. ఇందులో అమీర్ ఖాన్ జోడిగా కనిపించింది. జూన్ 20న విడుదలైన ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుంది. అయితే ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జెనీలియాకు సౌత్ సినిమాల గురించి ప్రశ్నలు ఎదురయ్యాయి. సౌత్ మూవీస్ హీరోయిన్స్ రోల్స్ పై ఓ యాంకర్ అడిగిన ప్రశ్నకు స్ట్రాంగ్ కౌంటరిచ్చింది. సౌత్ సినిమాల్లో హీరోయిన్లకు బలమైన పాత్రలు లభిస్తాయా ? అని యాంకర్ అడగ్గా.. ఆమె స్పందిస్తూ.. బలమైన పాత్రలు లభించవని అనుకోవడాన్ని ఖండించారు జెనీలియా. ఆమె మాట్లాడుతూ.. "ఒకసారి నేను నటించిన దక్షిణాది సినిమాలు చూడండి. నాకు మంచి పాత్రలు దక్కాయి. నటనలో నేను ఎక్కువ విషయాలు నేర్చుకుంది అక్కడే. మంచి అవకాశాలు అందించిన సౌత్ ఇండస్ట్రీకి నేను రుణపడి ఉంటాను. నేను హైదరాబాద్‌కు వెళితే, వారు ఇప్పటికీ నన్ను హాసిని (బొమ్మరిల్లు చిత్రంలోని పాత్ర) అని పిలుస్తారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020